APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 79 | ఆగస్టు 09 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## హిమాచల్‌ప్రదేశ్‌లో బస్సు బోల్తా.. ఎనిమిది మంది మృతి

సిమ్లా : హిమాచల్‌ప్రదేశ్ చంబా జిల్లాలోని చలువజ్ మోర్ సమీపంలో తిస్సా – బైరాగఢ్ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులతోపాటు ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను తిస్సాలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిస్సా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో అనుభవ్ శర్మ వెల్లడించారు. బైరాగఢ్ నుంచి చంబా జిల్లా వైపు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వివరించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 15 నుంచి 20 మంది ప్రయాణికులు ఉన్నారని తెలిపారు.

## జమ్మలమడుగులో వైసీపీ దీక్షల వద్ద ఉద్రిక్తత.. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అరెస్ట్

కడప : జిల్లాలోని జమ్మలమడుగులో వైసీపీ చేపట్టిన నిరసన దీక్షల వద్ద మూడో రోజు ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దీక్షలకు అనుమతి లేదంటూ పోలీసులు వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఆయన మూడో రోజు దీక్షా శిబిరం వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకున్నారు. శిబిరం పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డితో పాటు అక్కడికి చేరుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ద్రోహులనే కలుస్తారా.. విద్యార్థులను కలవరా

### ప్రధానిపై ఉద్ధవ్ విమర్శలు..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర విమర్శలు చేశారు. నిరసనలు చేస్తున్న యువతను కలవడానికి ప్రధానమంత్రికి సమయం ఉండటం లేదని, కానీ తమ పార్టీని వీడి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన ఎంపీలను కలవడానికి మాత్రం సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు. ముంబైలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉద్ధవ్ ఠాక్రే ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన తమ పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలను ఇటీవల ప్రధానమంత్రి మోదీ కలవడంపై ఉద్ధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రధానమంత్రికి యువతను కలిసేందుకు సమయం లేదు. కానీ తిరుగుబాటుదారులను కలవడానికి సమయం ఉంది' అంటూ ఉద్ధవ్ విమర్శించారు. షిండే నేతృత్వంలోని శివసేనకు 'అసలైన శివసేన'గా గుర్తింపు ఇచ్చిన ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ తమ వర్గం దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న సమయంలో ఈ భేటీ ఎందుకు జరిగిందని ఉద్ధవ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుపై ఒత్తిడి తీసుకురావడానికి చేసిన ప్రయత్నమే ఈ భేటీ అని ఆయన ప్రశ్నించారు. శివసేనలో చీలిక తర్వాత ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గాల మధ్య రాజకీయ పోరు కొనసాగుతోంది. ఇటీవల ఉద్ధవ్ వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు షిండే నేతృత్వంలోని శివసేనలో చేరడం ఈ వివాదాన్ని మరింత తీవ్రం చేసింది.

## జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు

### సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

రాంచీ: ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు. కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జీూజ), జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జీూజ–జ+ూ) నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ జేపీఎస్‌సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా Not Attempted అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు: ఉత్తమ్

హైదరాబాద్ : సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.



## కేబినెట్ లో బీజేపీకి మరో బెర్తు, ఆయనకే ఛాన్స్



ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల వేళ కూటమి నేతలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటికే ప్రణాళికలు రచిస్తున్నారు. వైసీపీ లక్ష్యంగా కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. ఇదే సమయంలో వైసీపీ సైతం కూటమిని టార్గెట్ చేస్తూ తమ కార్యాచరణ అమలు చేస్తోంది. కాగా.. ఏపీ మంత్రివర్గంలో మార్పుల పైన కొద్ది రోజులుగా ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. కొత్త అంశాలు చర్చగా మారాయి. ఏపీలో స్థానిక సంస్థలకు సిద్దం అవుతున్న వేళ రాజకీయంగా కొత్త అంశాలు చర్చకు వస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు అయి 26 నెలలు పూర్తయింది. మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని తొలుత భావించినా స్థానిక ఎన్నికల తరువాతనే జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇదే సమయంలో బీజేపీకి మరో మంత్రి పదవి దక్కనున్నట్లు ప్రచారం సాగుతోంది. గతంలోనే మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పైన హామీ ఇచ్చారు. నాగబాబుకు ఇంకా మంత్రి పదవి సాకారం కాలేదు. కేబినెట్ ప్రక్షాళన సమయంలో నాగబాబుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇదే సమయంలో బీజేపీ కి మరో మంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. ప్రస్తుత మంత్రివర్గంలోనూ మార్పులు ఉంటాయని కూటమి నేతల ద్వారా తెలుస్తోంది. దీంతో, గతంలోనే బీజేపీకి రెండో మంత్రి పదవి పైన హామీ ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా నాలుగు రాజ్యసభ స్థానాలు.. ప్రస్తుతం గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో బీజేపీకి అవకాశం దక్కలేదు. దీంతో.. ఇప్పుడు బీజేపీకి మరో మంత్రి పదవి పైన చర్చ తెర మీదకు వచ్చినట్లుగా పార్టీ నేతల సమాచారం. త్వరలో కేంద్ర కేబినెట్ లో ఏపీకి మరో మంత్రి పదవి దక్కనుంది. ఈ లెక్కల వేళ ఏపీలోనూ బీజేపీకి మంత్రి పదవి దక్కనుందని చెబుతున్నారు. కాగా.. కూటమి పాలన.. క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పైన సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వంలో మార్పులకు సిద్దం అవుతున్నారు. కేంద్రంలో బీజేపీ నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారు. రాష్ట్రంలో బీజేపీకి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. విజయవాడ, విశాఖ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారితో పాటుగా గతంలో పార్టీ కీలక బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి పేరు మంత్రివర్గ రేసులో ఉన్నారు. సామాజిక – ప్రాంతీయ సమీకరణాలతో చివరగా ఈ మంత్రి పదవి ఎవరికి దక్కుతుందనేది ఆసక్తిగా మారింది.

## జంపింగులకు మోడీ అభయం..



ఇటీవల రెండు నెలల కాలంలో తమ సొంత పార్టీలను వదిలేసి.. ఎన్డీయే కూటమికి, బీజేపీకి మద్దతు తెలుపుతున్న ఎంపీల సంఖ్య 24కు చేరింది. మహారాష్ట్రలో మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే పార్టీ శివసేన నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీలు.. మరో మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మద్దతు తెలిపారు. అలానే.. ఒక ఎంపీ శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండేకు మద్దతు తెలిపారు. ఇక, పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయిన దరిమిలా.. ఆమె పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు బీజేపీకి అనుకూలంగా మారారు. వీరంతా నేరుగా బీజేపీలో చేరలేదు. కానీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు ఇస్తున్న ట్టు బహిరంగ ప్రకటన చేశారు. అంతేకాదు.. తమకు వేరుగా కుర్చీలు వేయాలంటూ.. పార్లమెంటు స్పీకర్‌కు విన్నవించారు. వీరి విజ్ఞాపన మేరకు స్పీకర్ కూడావారికి ప్రత్యేక సీట్లు కేటాయించారు. ఈవ్యవహారం.. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలను భారీ ఎత్తున కుదిపివేస్తోంది. నీట్ సహా.. ఎంపీల జంపింగు, వారికి పార్లమెంటులో ప్రత్యేక కుర్చీలు వేయడం వంటి వాటిని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. నిజానికి ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం ఒకపా ర్టీ నుంచి విజయం దక్కించుకుని వేరే పార్టీకి మద్దతు తెలిపేవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామాలు ఇలా సాగుతుంటే.. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ తనదైన శైలిలో రాజకీయాలు చేస్తున్నారు. రోజు ఉదయా న్నే ఆయన జంపింగు ఎంపీలతో భేటీ అవుతున్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ పేరుతో వీరిని పిలిచి.. తనదైన శైలిలో వారికి ధైర్యం చెబుతున్నారు. --నేనున్నాను. మీరు భయ పడవద్దు. -- అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు.. వారికి కొసరి కొసరి.. అల్పాహారం వడ్డించిన తీరుపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఒకప్పుడు.. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంప్ చేసిన నేతలను ప్రధానులు పట్టించుకునేవారు. అంతేకాదు.. వీరి పట్ల సదభిప్రాయం కూడా ఉండేది కాదు. ఎందుకంటే.. ప్రజలు ఇచ్చిన తీర్పును వారు తుంగలో తొక్కారన్న భావన ఉండడమే. కానీ.. ప్రస్తుతం సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోడీనే జంపింగులకు నేనున్నానంటూ.. అభయం ప్రసాదించడం..వారితో బ్రేక్ ఫాస్టు మీటింగులు పెట్టి.. అభినందించడం వంటివాటిని ప్రజాస్వామ్య వాదులు.. ప్రతిపక్ష నాయకులు కూడా తీవ్రంగా తప్పుబడుతున్నారు. భవిష్యత్తు రాజకీయాలకు ప్రధాని మోడీ ఎలాంటి సందేశం ఇస్తున్నారని? వారు నిలదీస్తున్నారు. ఇది సరైన విధానం కాదని.. విశ్వగురు కీర్తికి అపకీర్తి తెస్తున్నారని కొందరు మండిపడుతున్నారు. ఇక, ఈ పరిణామాలపై ప్రతిపక్షాలు మరింత మండిపడుతున్నాయి. ఒకవైపు చర్యలు తీసుకోవాలనితాము కోరుతుంటే.. జంపింగులను అక్కున చేర్చుకుని అభయం ప్రసాదించడం ఏంటని నిప్పులు చెరుగుతున్నారు.

## పాక్ కోసం గూఢచర్యం

### ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్ అరెస్టు



పాక్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డ భారత ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం మే నెలలోనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదంతం వెనుక భారీ గూఢచర్య నెట్‌వర్క్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నిఘా ఆఫీసర్లు పన్నిన హనీట్రాప్‌లో వింగ్ కమాండర్ పడ్డాడని చెప్పాయి. నిందితుడిపై అప్పటికే కొంతకాలంగా నిఘా పెట్టి ఆపై పోలీసులకు సమాచారం అందించామని ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధి తెలిపారు. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న వింగ్ కమాండర్ హనీట్రాప్‌లో పడ్డట్టు పోలీసులు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో పరిచయమైన ఒక మహిళ అతడి పరిస్థితిని ఆసరాగా చేసుకుని గుఢచర్యానికి ఉసిగొల్పింది. 'చాటింగ్‌తో వాళ్ల పరిచయం మొదలైంది. ఆ తరువాత వీడియో కాల్స్ చేసుకున్నారు. అతడికి నమ్మకం కలిగించాక ఆమె మిలిటరీ కదలికల సమాచారం, ఫొటోలను కోరింది' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహిళ కోరిక మేరకు కీలకమైన సమాచారం, డాక్యుమెంట్స్‌ను వింగ్ కమాండర్ డిజిటల్ మాధ్యమాల ద్వారా షేర్ చేశాడు. ఆ తరువాత ఆమె సూచనలతో అతడు తన సహోద్యోగి ఫోన్‌లో స్పైవేర్ కూడా ఇన్‌స్టాల్ చేశాడు. రిమోట్‌గా డివైజ్‌లోని సమాచారాన్ని తస్కరించేందుకు, లోకేషన్ డేటాను తెలుసుకునేందుకు, ఫోన్ కాల్స్‌ను వినేలా స్పైవేర్‌ను డిజైన్ చేశారు. పాక్‌లోని హ్యాండ్లర్ల సూచనల ప్రకారం మహిళ ఆ వింగ్ కమాండర్‌ను ఉచ్చులోకి దింపినట్టు గుర్తించారు. ఇక శత్రుమూకలకు చేరిన సమాచారంతో ముప్పు ఎంత ఉందనేది విశ్లేషిస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. రక్షణ రంగానికి చెందిన సీక్రెట్ సమాచారాన్ని తెలుసుకునేందుకు ఉద్దేశించిన పాక్ నిఘా నెట్‌వర్క్‌లో మహిళ భాగమైన ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళకు మార్గనిర్దేశనం చేస్తున్న విదేశీ హ్యాండర్లు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## మోహన్‌లాల్‌కు వీసా చిక్కులు.. సిడ్నీ షో వాయిదా!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ అభిమానులకు నిరాశ ఎదురైంది. ఆయనకు ఆస్ట్రేలియా వీసా మంజూరు కాకపోవడంతో సిడ్నీలో శనివారం జరగాల్సిన లైవ్ షో వాయిదా పడింది. నార్వెస్ట్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా 'వైకిట్టు ఎంధా పరిపాడి(ఈ సాయంత్రం ఏంటి కార్యక్రమం)' పేరిట ఈ షో జరగాల్సి ఉంది. మోహన్‌లాల్ సహా పలువురు కళాకారులూ ఇందులో పాల్గొనాల్సి ఉంది. ప్రస్తుతం సింగపూర్‌లో ఉన్న మోహన్‌లాల్ ఆస్ట్రేలియా వీసా కోసం ఎదురుచూశారు. ఆయన బృందంలోని పలువురు సభ్యులు ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారు. అయితే.. ఆయన వీసా సకాలంలో రాకపోవడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది. ఈ విషయమై మోహన్‌లాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ఈ పరిణామం నన్ను ఎంతో బాధించింది. ఇలా ఎలా జరిగిందో నాకు తెలియదు. సాంకేతిక లోపమా లేక క్లరికల్ తప్పిదమేమైనా అయ్యుండొచ్చు. దీనిపై మరింత వివరాల్లోకి వెళ్లడం లేదు. ఈ పరిస్థితికి బాధ్యత నాదే' అని సింగపూర్ నుంచే ఓ వీడియోను పోస్ట్ చేశారు. తనను నమ్మి కార్యక్రమానికి టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులకు క్షమాపణలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రద్దు చేయలేదని, త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. వీసా దరఖాస్తు తిరస్కరణకు గురైందని కాకుండా.. అనుమతి ప్రక్రియలో జాప్యం మాత్రమే జరిగిందని నిర్వాహకులు స్పష్టం చేసినట్లు సమాచారం.

## భారత స్వాతంత్ర్యం పోరాటంలో BJP-RSS పాత్ర శూన్యం: ఖర్గే

హల్ద్వాని (ఉత్తరాఖండ్) : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారతీయ జనతా పార్టీ (BJP), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని, వారి నుంచి కాంగ్రెస్ పార్టీ దేశభక్తి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్ నాయకులెవరూ దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లలేదని ఖర్గే విమర్శించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లి ఉంటే, వారు గతంలో కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత మారినవారే తప్ప అసలైన బీజేపీ/ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారు కారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని, కాంగ్రెస్ నాయకులే నిజమైన దేశభక్తులని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని కొనియాడారు. బీజేపీ నాయకుల్లా కాకుండా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రజల్లోకి వెళ్తూ యువకులు, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఆగస్టు 8న మహాత్మా గాంధీ ప్రారంభించిన 'క్విట్ ఇండియా'(1942) ఉద్యమాన్ని ఖర్గే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో దేశ ప్రజలంతా ఏకమై బ్రిటిష్ పాలనను పారద్రోలారని అన్నారు. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ సైనికుల త్యాగాలను ఆయన ప్రశంసించారు. కుమావూన్, గర్హ్వాల్ రెజిమెంట్ల ప్రాముఖ్యాన్ని, తొలి పరమ్ వీర్ చక్ర గ్రహీతను స్మరించుకుంటూ, ఉత్తరాఖండ్ ప్రజలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఇవాళ జరిగిన ఈ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల బరిలో తమ స్వాతంత్ర్య పోరాట చరిత్రను, రాజ్యాంగ పరిరక్షణను ప్రధాన అస్త్రాలుగా మలచుకుని ముందుకు సాగుతోంది.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి విరాళం




ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) ఆగస్టు 8 : పెదతాడేపల్లి వాస్తవ్యులు కందిగిరి చంద్రశేఖర్ శ్రీమతి రత్నమాల దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ ఒ గోపాల స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి అన్నదాన పథకము నిమిత్తం రూ.2,501/-లు మరియు శ్రీ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.2,501/-లు వెరసి రూ.5002/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది.

## ఏపీ TG. నవోదయలో అడ్మిషన్లు

**మరో ఛాన్స్. వినియోగించుకోండి.**



గోకవరం ఆగస్టు 8 జి ఎస్ బి వార్త : జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో అడ్మిషన్లకు గడువును అధికారులు మరోసారి పొడిగించారు. నిన్నటితో గడువు ముగియగా ఈ నెల 10 వరకు అవకాశం కల్పించారు.ాఖ+ 11, 12 తేదీల్లో దరఖాస్తుల సవరణ చేసుకోవచ్చని తెలిపారు.ూాలో 15, TGలో 15 JNVలు ఉన్నాయి. నవంబర్ 28న ఎగ్జామ్ ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు 6 నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యం కల్పిస్తారు. గ్రామీణ విద్యార్థులకు 75% సీట్లు కేటాయిస్తారు.

## కారు దూసుకెళ్లిన కేసులో నిందితుల అరెస్ట్




గోకవరంఆగస్టు 8 జి ఎస్ బి వార్త : ప్రసాదాదిత్య మాల్ సమీపంలో బైక్ మీద .వెళు_న్న ఇద్దరు వైద్య విద్యార్థులను కారుతో ఢీకొట్టి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో ప్రకాష్నగర్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి కీలక సాక్ష్యాలను సేకరించిన పోలీసులు నిందితులను రాజమండ్రి రెండో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం వారికి 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం నిందితులను సెంట్రల్ జైలుకు తరలించనున్నారు.

## గోకవరం-రాజమండ్రి సింగిల్ స్టాప్ సర్వీసులు పెంచాలి!

### తగ్గిన బస్సు సర్వీసులతో ప్రయాణికుల అవస్థలు.. ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సుల కోసం డిమాండ్

గోకవరం: ఆగస్టు 8 జి ఎస్ బి వార్త : గోకవరం మండల ప్రజలకు అత్యంత కీలకమైన గోకవరం--రాజమండ్రి రహదారిపై సింగిల్ స్టాప్ బస్సు సర్వీసులు తగ్గిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గతంలో తరచూ అందుబాటులో ఉండే సింగిల్ స్టాప్ బస్సులు ప్రస్తుతం తగినంతగా లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవల కోసం వెళ్లే వారు, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గోకవరం--రాజమండ్రి మధ్య సింగిల్ స్టాప్ సర్వీసులను పెంచాలని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

**20 నిమిషాలకో బస్సు ఎక్కడ?** గత వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో గోకవరం నుంచి రాజమండ్రికి సుమారు 20 నిమిషాలకోసారి సింగిల్ స్టాప్ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేవని ఎంపీపీ సంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. ప్రస్తుతం సర్వీసులు తగ్గిపోవడంతో రాజమండ్రి వెళ్లేందుకు ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో గోకవరం డిపోలో 60 బస్సులు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 43కు తగ్గిందని ఆమె పేర్కొన్నారు. అంటే 17 బస్సుల కొరత ఏర్పడిందని, ఈ కొరత ప్రభావం నేరుగా ప్రయాణికులపై పడుతోందని తెలిపారు.

**విద్యార్థులు, ఉద్యోగులకు ఇక్కట్లు :** గోకవరం మండలం నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు రాజమండ్రికి రాకపోకలు సాగిస్తుంటారు. సకాలంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, ఉద్యోగులు కార్యాలయాలకు సమయానికి చేరుకోవడం కష్టంగా మారుతోందని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, అవసరమైన రూట్లలో తగినన్ని బస్సులు లేకపోతే ఆ పథకం ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనం పరిమితమవుతుందని ఆమె పేర్కొన్నారు.

**ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు సర్వీసులు** : ముఖ్యంగా ఉదయం విద్యార్థులు, ఉద్యోగులు రాజమండ్రికి వెళ్లే సమయంలో, సాయంత్రం తిరిగి గోకవరం చేరుకునే సమయంలో అదనపు సింగిల్ స్టాప్ సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తరచూ బస్సులు అందుబాటులో ఉంటే ప్రయాణికుల నిరీక్షణ సమయం తగ్గడంతో పాటు రాజమండ్రికి వెళ్లే వారి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని చెబుతున్నారు.

**రాజమండ్రిపై ఆధారపడుతున్న మండల ప్రజలు :** గోకవరం మండలానికి రాజమండ్రి ప్రధాన వాణిజ్య, విద్యా, వైద్య కేంద్రంగా ఉంది. విద్య, ఉద్యోగం, వ్యాపారం, వైద్యం తదితర అవసరాల కోసం ప్రతిరోజూ అనేక మంది రాజమండ్రికి వెళ్తుంటారు. దీంతో గోకవరం--రాజమండ్రి మధ్య ప్రజా రవాణా వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇలాంటి కీలక రూట్‌లో సింగిల్ స్టాప్ సర్వీసులు తగ్గిపోవడం వల్ల ప్రయాణికులు అదనపు సమయం, ఖర్చుతో ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు.

**ఆర్టీసీ అధికారులు దృష్టి సారించాలి** : గోకవరం--రాజమండ్రి మధ్య గతంలో ఉన్న సింగిల్ స్టాప్ సర్వీసులను పునరుద్ధరించడంతో పాటు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## రెండో రోజు ఘనంగా బంగారు వరలక్ష్మి కానుక లక్కీడ్రా-4..



కోరుకొండ ఆగస్టు 8 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలోని శ్రీ రాజా ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం సాయంత్రం కోరుకొండ మండలం గ్రామాలకు సంబంధించి నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోరుకొండ మండలం గ్రామాల నుంచి భారీగా మహిళలు, తరలివచ్చి పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావుకి జంబూపట్నం, గ్రామస్తులు, కూటమి నాయకులు, ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని నాట్య గణపతి స్వామివారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. అనంతరం ప్రాంగణానికి చేరుకున్న కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం పెంపొందించడం, కుటుంబ వ్యవస్థలో సనాతన ధర్మ విలువలను మరింత బలోపేతం చేయడం, శ్రావణమాసంలో ప్రతి పేద మహిళ ఆనందంగా వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవాలనే సంకల్పంతోనే బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కుల మతాలకతీతంగా ప్రతి మహిళకు గౌరవం దక్కాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా ప్రోత్సాహం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తామనన్నారు. అనంతరం కోరుకొండ మండలానికి చెందిన గ్రామాలకు సంబంధించి లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో గెలిపొందిన 270 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు, పసుపు, కుంకుమను కంబాల శ్రీనివాసరావు దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే లక్కీడ్రాలో గెలిపోందని 1500 మంది మహిళలకు పట్టు చీరలు, పసుపు, కుంకుమ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి విరాళం




ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 8 : గుజరాత్ వాస్తవ్యులు యర్రాప్రగడ అజయ్ మౌద్గల్య శ్రీమతి బంగారు లక్ష్మి అనూష దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ ఒ గోపాల స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి అన్నదాన పథకము నిమిత్తం రూ5,116/-లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది.

## బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు



కాజులూరు( జిఎస్ బి వార్త) ఆగస్టు 8 : సొంత గ్రామంలో ప్రజలకు తన వంతు సహాయం అందించాలనే మంచి ఉద్దేశ్యంతో, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గునిపే బాలాజీ ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని చట్టాలపై అవగాహన పెంచుకుని , న్యాయ విజ్ఞానముతో ప్రజలు మంచి జీవన విధానంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చిన కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యేలూరు సుబ్రహ్మణ్యం కాజులూరు మండలం వల్లిపాలెం గ్రామంలో న్యాయవాది, బాలాజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన పాల్గొని ప్రసంగించారు, మరొక సీనియర్ న్యాయవాది, శ్రీ బచ్చు రాజేష్ ప్రస్తుతం ఉన్న పరిస్తితులలో ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకుని జీవించాలని సూచించారు. కాకినాడ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానల్ న్యాయవాది శ్రీ యడ్ల కుటుంబరావు న్యాయవాది మాట్లాడుతూ పేద ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ప్రతి జిల్లా ఆవరణలో న్యాయవాదులను పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం కావాలంటే కాకినాడ జిల్లా కోర్టు ఆవరణలో గల మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వారిని సంప్రదించి న్యాయ సహాయం పొందాలని సూచించారు .ప్రజలందరికీ ఉపయోగపడే ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమం ఏర్పాటు చేసిన బాలాజీ దంపతులను ప్రముకులు సత్కరించారు అనంతరం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలు, వృద్ధులకు, నూతన వస్త్రాలను ప్రముఖుల చేతుల మీదుగా అందించారు,10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధికరాయుడు విజయ భాస్కర్,మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని అందించారు కార్యక్రమంలో న్యాయవాదులు నాగభూషణం, పులిదిండి శేఖర్,సదస్సులో కవి మధునాపంతుల సత్యనారాయణ, వెంటపల్లి రమేష్, గోపాల్ రెడ్డి తదితరులు

## శ్రీ నేరేళ్ళమ్మతల్లికి ఘనంగా "సారె" సమర్పణ

**పురగిరిక్షత్రియుల ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపు**





అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 8 : కాకినాడ జిల్లా, అన్నవరం గ్రామదేవతగా పూజింపబడుచున్న, స్థానిక పురగిరిక్షత్రియుల ఇలవేల్పు శ్రీ నేరేళ్ళమ్మవారికి శనివారం ఘనంగా "సారె" సమర్పించారు. మంగళద్రవ్యాలు,వివిధ రకాల పిండివంటలు,ఫల,పుష్పాలతో కూడిన పవిత్ర సారెను మహిళలు శిరస్సున ధరించి మంగళవాయిద్యాల నడుమ గ్రామమంతా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా పురగిరిక్షత్రియ ప్రముఖులంతా మహిళా భక్తులతో, అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు అనంతరం పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, వివిధ రకాల ఫలాలు, పిండివంటలతో కూడిన సారెను నేరేళ్ళమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. లోకరక్షణార్థం, రైతాంగం వృద్ధి కోసం, పాడిపంటలతో ప్రజలు సుఖఃసంతోషాలతో జీవించాలని, అమ్మవారికి ఎంతో ప్రీతికర...

కాకినాడ జిల్లా, అన్నవరం గ్రామదేవతగా పూజింపబడుచున్న, స్థానిక పురగిరిక్షత్రియుల ఇలవేల్పు శ్రీ నేరేళ్ళమ్మవారికి శనివారం ఘనంగా ''సారె'' సమర్పించారు. మంగళద్రవ్యాలు,వివిధ రకాల పిండివంటలు,ఫల,పుష్పాలతో కూడిన పవిత్ర సారెను మహిళలు శిరస్సున ధరించి మంగళవాయిద్యాల నడుమ గ్రామమంతా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా పురగిరిక్షత్రియ ప్రముఖులంతా మహిళా భక్తులతో, అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు అనంతరం పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, వివిధ రకాల ఫలాలు, పిండివంటలతో కూడిన సారెను నేరేళ్ళమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.

## అత్తింటి వేధింపుల నుండి కాపాడండి.. తన కుటుంబానికి న్యాయం చేయండి..



కోరుకొండ ఆగస్టు 8 (జి ఎస్ బి వార్త) : రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండ గ్రామానికి చెందిన ఓ వితంతు మహిళ తనకు న్యాయం చేయాలంటూ మీడియా ముందుకు వచ్చింది. శుక్రవారం కోరుకొండ లో ఏడిద ప్రియదర్శిని మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించి అత్తవారి గ్రామం రఘుదేవపురంలో ఇంటింటికి వెళ్లి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తన అత్తమామలకు సంబంధించినటువంటి ఇల్లు పొలాలు తన ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులు కాజేసి తనను తన ఇద్దరు పిల్లలను రోడ్డుపై నిలబెట్టారని ఆమె కన్నీరు మున్నీరయ్యారు. తన భర్త మృతి చెందడంతో ఇద్దరు పిల్లలతో తన భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. నా అత్తమామలకు సంబంధించినటువంటి ఇంటికి వెళితే వారు తనపైన తన పిల్లల పైన దాడి చేశారని ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసామన్నారు. తనకు న్యాయం జరిగే వరకూ నిరాహార దీక్ష చేపడతానని ఆమె ప్రకటించింది. బాధిత మహిళ మాట్లాడుతూ, అత్తమామలు లేకపోవడంతో తన ఆడపడుచులు, వారి భర్తలు తనను అత్తింటి నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. గతంలో తనపై భౌతిక దాడి చేసి గాయపరిచారని, ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. తన తల్లిదండ్రులపై కూడా దాడి చేసి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారని, తనకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నప్పటికీ వారికి రావాల్సిన హక్కులను కూడా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనను మానసికంగా వేధిస్తూ ఒంటరిగా చేస్తున్నారని కన్నీటి పర్యంతమైంది. స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది. న్యాయం కోసం బిక్షాటన చేస్తున్నానని, అవసరమైతే నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించింది. న్యాయం జరగకపోతే తనకు ఆత్మహత్యే మార్గమవుతుందేమోనన్న ఆందోళనను కూడా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పాస్టర్ మోసే బాబు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భర్తను కోల్పోయిన

ఈ మహిళకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, వారికి రావాల్సిన చట్టబద్ధమైన హక్కులను కూడా నిరాకరిస్తున్నారని ఆరోపించారు. బాధితురాలికి రావాల్సిన హక్కులు కల్పించి ఆమె కుటుంబానికి తక్షణమే న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ప్రస్తుత ప్రజా ప్రతినిధులు అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులు అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ మోజెస్ బాబు మాట్లాడుతూ అవసరమైతే బాధిత కుటుంబానికి మద్దతుగా తాను కూడా నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు మీడియా ముఖంగా ఆయన తెలిపారు. మహిళకు జరిగిన అన్యాయంపై మహిళా సంఘాలు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ మీడియా సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి క్షేత్రం

ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) ఆగస్టు 8 : ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులు ఏడు ప్రదర్శనలు గావించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. వేకువజామున సుప్రభాత సేవతో ప్రారంభమైన దర్శన కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. వాడపల్లి కొత్త వంతెన నుండి ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో స్వయంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూరి చక్రధర్ రావు రంగంలోకి దిగారు, పోలీసులతో పాటు ఆలయ సిబ్బందిని కలుపుకొని భక్తులకు ఇబ్బంది లేకుండా తక్షణమే ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ప్రతి శనివారం ట్రాఫిక్ జామ్ కావడం సరసు భక్తులు ఇబ్బందులు గురవుతున్నారు. లొల్లవంతన నిర్మాణం జరుగుతున్నది ఆవంతన నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు.



RNI AP BIL14872/2024
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్



# ప్రజా సమస్యల పరిష్కారానికై ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ప్రజాదర్బార్ లో రైతులకు రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ



గోకవరం ఆగస్టు 8 జి ఎస్ బి వార్త : ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు . శనివారం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఇదే కార్యక్రమంలో రైతులకు రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయానికి సంబంధించిన నిధులు, అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు మంజూరు చేశామని ప్రతి రైతుకు తన భూమి తన హక్కుగా రాజముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తూ, అన్నదాత సుఖీభవతో రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఇతర సంక్షేమ పథకాల అమలును పకడ్బందీగా చేస్తామని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రెండోసారి కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజల సంక్షేమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము,ఎస్ వి ఎస్ అప్పలరాజు,స్టేట్ ఆర్య వైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు,గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర,మండల పార్టీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పురం శెట్టి శివాజీ,క్లస్టర్ ఇంచార్జ్ బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారాం,నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు, మాజీ సర్పంచ్ విడుదల అర్జునరావు,గళ్ళ రాము,బోదిరెడ్డి సుబ్బారావు, సుమన్ సత్యం రాజా, ఎంపీటీసీ మరిసె అరుణ అప్పారావు, మండిగ గంగాధర్, ఎస్ బాబు,గుండా శివ, ఆచంట రాజు, సింగారియ్య, దిండి రాజు, మాగంటి గంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం లో చిన్న కార్లు ఢీకొని ప్రమాదం




గోకవరంఆగస్టు 8 జి ఎస్ బి వార్త : గోకవరం గ్రామ శివార్లలో గల హాట్ స్పాట్ సమీపంలో ఎదురు ఎదురుగా వస్తున్న రెండు చిన్న కార్లు ఢీకొన్నాయి. పూ డి పిల్లి కాలనీకి వెళుతున్న చిన్న కారు మ లుపు తిరుగుతుండగా గోకవరం నుండి రాజమండ్రి వెళ్తున్న హి ఱ్రా ల కారు దానిని ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు కార్ల ముందు భాగాలు ధ్వంసం అయ్యాయి. సమాచారం అందుకున్న గోకవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సమాచారం సేకరిస్తున్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అయినాల అర్జున్ రావు




కోరుకొండ ఆగస్టు 8 (జి ఎస్ బి వార్త) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రతిపాదన మేరకు రాష్ట్ర శాఖ నుండి అందిన ఉత్తర్వుల ప్రకారం,అయినాల అర్జున్ రావు స్కూల్ అసిస్టెంట్ (మ్యాథమెటిక్స్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం, కోరుకొండ మండలం నందు విధులు నిర్వహిస్తున్నారు. వీరిని పి.ఆర్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. సంఘం బలోపేతం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన వీరి సేవలను రాష్ట్ర నాయకత్వం గుర్తించి ఈ గౌరవప్రదమైన బాధ్యతలను అప్పగించడం తూర్పుగోదావరి జిల్లా శాఖకు గర్వకారణం. వీరు తమ నూతన బాధ్యతల్లోనూ సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి మరింత సమర్ధవంతంగా సేవలందించి పి.ఆర్.టి.యు ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని జిల్లా శాఖ ఆకాంక్షిస్తుంది ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పల్ల రాజారావు గారు కోరుకొండ మండలం పి ఆర్ టి యు ప్రెసిడెంట్ మట్ట శివన్నారాయణ గారు జనరల్ సెక్రెటరీ సాదే రాజుగారు మరియు ఎం వి వి ఎస్ ఎస్ ఎస్ శర్మ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ గారు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు .

# తల్లిపాలే బిడ్డకు ఔషదం...

సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఔషందంగా పనిచేస్తాయని అంగన్వాడి సూపర్వైజర్ ఎండి సుల్తాన్ బీబీ, ఉమాదేవి లు అన్నారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పెద్దాపురం ప్రాజెక్టు అధికారిని జి ఉష సూచనలతో సూపర్వైజర్ ఎండీ సుల్తాన్ బీబి సామర్లకోట మునిసిపాలిటీ పరిధిలోని కోటబజారు 1,2 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమము శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని, ఇతర ద్రవ పదార్థాలు ఏమీ పట్టరాదని, ఆరు నెలలు పూర్తి అయ్యేవరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. ఏఎన్ఎం సత్యవేణి మాట్లాడుతూ తల్లిపాలు ఏ విధముగా ఇవ్వాలో తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా తల్లిపాల వలన ప్రయోజనాలు, బాలింతలు, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలువురు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగారపు విజయ, జి ఎం ఎస్ కె హిమజ, ఎ ఎన్ ఎం సి హెచ్ భావానీ అంగన్వాడి కార్యకర్తలు వి వెంకటలక్ష్మి, ఎ వాణిదేవి, ఆశా వర్కర్ లు, అంగన్వాడీ హెల్పర్లు తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గంగాలమ్మ బోనాల వేడుక..

### మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు హాజరు..



కోరుకొండ ఆగస్టు 8 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం గాడాల గ్రామంలో శ్రీ గంగాలమ్మ అమ్మ వారి బోణాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచినిర్వహించిన ఈ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డాక్టర్ రాజశ్రీ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు పూజల్లో పాల్గొన్నారు. ఆషాడ మాసం సందర్భం గా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలకు పండ్లతో శాకాంబరి అలంకరణ చేశారు. అనంతరం అమ్మ వారికి సారే సమర్పణ, 700 ముత్తయి దువులకు ఒడి బియ్యం, పసుపు కుంకుమ , జా కెట్లు, గాజులు అందజేశారు. వందలాదిమంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...

### చేనేత రంగ అభివృద్ధికి కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి..

### అంగరలో నేతన్నల సేవలో కార్యక్రమంలో చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ...




కపిలేశ్వరపురం(జిఎస్ బి వార్త) : అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామంలోని చేనేత సహకార సంఘం ప్రాంగణంలో నిర్వహించిన 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ , తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ క్షితీజ్ ఆదిత్య శర్మ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, నియోజకవర్గానికి చెందిన సీనియర్ చేనేత కార్మికులను శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ చేనేత రంగం రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. తరతరాలుగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న చేనేత కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. 'నేతన్నల సేవలో' పథకం ద్వారా రాష్ట్రంలోని 71,536 మంది చేనేత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం చేనేత రంగానికి ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని, ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్గా నిలుస్తూ, స్వయంగా చేనేత వస్త్రాలను ధరించి చేనేతకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారని కొనియాడారు. చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత రంగ అభివృద్ధికి ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మగ్గం పనులు చేస్తూ కంటి సమస్యలు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. చేనేత కుటుంబాల ఆర్థిక, సామాజిక భద్రతకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. నేతన్న నేస్తం, చేనేత పింఛన్లు, ఉచిత విద్యుత్, యార్న్ సబ్సిడీ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహాయం వంటి పథకాల ద్వారా చేనేత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచిత విద్యుత్ పథకం ద్వారా నెలకు 200 నుంచి 400 యూనిట్ల వరకు విద్యుత్ సౌకర్యం కల్పించడం చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికుల సమస్యలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాత్రం చేనేత కుటుంబాల అభ్యున్నతి కోసం కార్యాచరణతో ముందుకు సాగుతోందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# శాకంబరి దేవి రూపంలో దర్శనమిచ్చిన అనపర్తి గ్రామ దేవత శ్రీ వీరుళ్లమ్మ



అనపర్తి ఆగస్టు 8 ( జి ఎస్ బి వార్త ) కోరిన కోర్కెలు తీర్చే దేవతగా పేరుగాంచిన అనపర్తి గ్రామ దేవత శ్రీ వీరుళ్లమ్మ అమ్మవారు శుక్రవారం శా కాంబరి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు దాదాపు 1000 కిలోల బరువు కలిగిన వివిధ రకాల తాజా కూరగాయలు, పచ్చని ఆకుకూరలు , రకరకాల పండ్లను ఉపయోగించి సుమారు 8 గంటల పాటు శ్రమించి అమ్మవారిని అత్యంత రమణీయంగా అలంకరించారు. శుక్రవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని పూజలు నిర్వహించారు.

# కరప లో సమస్యలతో గ్రీవెన్స్

### ట్రైనీ కలెక్టర్ ఆధ్వర్యంలో పిర్యాదు లు స్వీకరణ

### ఎంపీటీసీ లు గౌరవ వేతనం రావడం లేదని కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి పిర్యాదు



కరప, ఆగస్టు 8 (జిఎస్ బి వార్త) : శుక్రవారం కరపలోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం కాకినాడ రూరల్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన "ఒక నెల – ఒక గ్రామం" ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. క్షేత్రస్థాయిలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మౌలిక వసతుల కొరత ఉందనే విషయానికి ఈ వేదిక అద్దం పట్టింది. విశేషమేమిటంటే, బాధితులతో పాటు స్వయంగా కూటమి నాయకులు, కార్యకర్తలే అర్జీలు పట్టుకుని అధికారుల ముందుకు రావడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర మంత్రుల జిల్లా పర్యటన కారణంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఈ సమావేశానికి హాజరుకాలేకపోవడంతో, తమ సమస్యలు తక్షణమే తీరతాయని ఆశించిన పలువురు అర్జీదారులకు కొంత నిరాశ ఎదురైంది. అయితే, నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కాకినాడ ఆర్డీఓ ఎస్. మల్లిబాబు, ట్రైనీ కలెక్టర్ ప్రియ, డీడీఓ పి. వాసుదేవరావు బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. కరప, కాకినాడ రూరల్ మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వేదికలో 95 పిర్యాదు లు రాగా సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు, తల్లికి వందనం పథకం లబ్ధి, ఇళ్ల స్థలాల పట్టాలు, హౌసింగ్ రుణాలు, అసైన్డ్ భూములను 22ఎ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్లపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. ముఖ్యంగా జెడ్. భావరం ప్రాంతం నుంచి రోడ్లు, డ్రెయిన్ల కోసం ఏకంగా 40 కి పైగా అర్జీలు రాగా, వేళంగిలో లీకవుతున్న పీహెచ్సీ భవనానికి నిధులు ఇవ్వాలని కూటమి నాయకులు వినతిపత్రం ఇచ్చారు. దీంతో పాటు, ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనున్నా గత మూడేళ్లుగా గౌరవ వేతనం రావడం లేదని కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి అధికారు దృష్టికి తెచ్చారు. కాకినాడ భానుగుడి సెంటర్లోని బస్ షెల్టర్ లోపాలు, కరప మెయిన్ రోడ్డులో చిరువ్యాపారుల ఆక్రమణలు, మార్కెట్ సెంటర్లో ఆటోల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, జగనన్న కాలనీల్లో వీధిదీపాలు, రోడ్ల లేమిపై స్థానికులు సంతకాలతో కూడిన వినతులను సమర్పించారు. పంట కాలువల ఆక్రమణ, ఆక్వా చెరువుల కలుషిత నీటి విడుదల, భూ విస్తీర్ణంలో వ్యత్యాసాలపై కూడా పలు ఫిర్యాదులు నమోదయ్యాయి. అందిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేశామని, ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ప్రత్యేకాధికారి మల్లిబాబు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన వినతులపై ఎంత ఖర్చు అవుతుందో వెంటనే అంచనాలు (ప్రతిపాదనలు) తయారు చేసి నివేదిక ఇవ్వాలని మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. సంబంధిత శాఖాధికారుల సమక్షంలో సమస్యలను చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరప, కాకినాడరూరల్ మండలాల ఎంపీడీఓలు జె. శ్రీనివాస్, ఎస్.సతీష్, కరప తహసీల్దార్ ఆకుల లక్ష్మీసరస్వతి,ఎంపీడీఓ జె శ్రీనివాస్,డిప్యూటీ ఎంపీడీఓలు ఎస్వీ శ్రీనివాసరావు,మండల సచివాలయాల అధికారి కర్రి శ్రీనివాసరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు

గొల్లప్రోలు, ఆగస్టు 8 (జిఎస్ బి వార్త) : నేతన్న సేవలో భాగంగా రూ.25 వేలు ప్రోత్సాహ కం అందించడంతో పాటు, పరికరాల కొను గోలులో 15% సబ్సిడీ కల్పిస్తున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవము-2026" వేడుకలు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, కాకినాడ వారి ఆద్వర్యంలో గజ్జలమ్మ దేవాలయం,తాటిపర్తి,గొల్లప్రోలు మండలం నందు ఘనంగా జరగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అర్హులైన వారికి 50 సంవత్సరాల వయసుకే రూ.4,000 వృద్ధాప్య పింఛను అంద జేస్తున్నట్లు తెలిపారు. సాధారణ మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ మగ్గాలకు నెలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం నేతన్న సేవలో' భాగంగా రూ.25 వేలు ప్రోత్సాహకం అందించడం తో పాటు,పరికరాల కొను గోలు లో 15% సబ్సిడీ కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తో రూ.15 కోట్లతో పైలట్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంజరిగిందన్నారు. జాతీయస్థాయి చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటుకు చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. ఆయుర్వేద కళాశాల ఏర్పాటుతో పాటు ఇతర అభివృద్ధి పనులతో పిఠాపురం నియోజక వర్గం ఎంతో అభివృద్ధి ని సాధించ నుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముకగా నిలిచిన చేనేత రంగానికి పూర్వ వైభవం సంతరింప జేసేలా ప్రభుత్వం "నేతన్న సేవలో" కార్యక్రమం అమలు

**ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు** : భారతీయ సాంస్కృతిక వారసత్వానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముకగా నిలిచిన చేనేత రంగానికి పూర్వ వైభవం సంతరింపజేసేలా ప్రభు త్వం నేతన్న సేవలో' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని శాసనమండలి సభ్యులు కొణిదెల నాగ బాబు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని దేశవ్యాప్తం గా ఘనంగానిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. శ్రమించే ప్రతి చేనేత కార్మికుడి కి తగిన ప్రతిఫలం దక్కాలనే ఉద్దేశంతో 'నేతన్న సేవలో' పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 ,000 చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 3,639 చేనేత కుటుంబా లకు రూ.9 కోట్ల 9 లక్షల 75 వేలనుఅందజేయడం జరిగిందని, ఇందులో ఒక్క పిఠాపురం నియోజ కవర్గం లోనే 1,894 చేనేత కుటుంబాలు లబ్ధి పొందా యని వెల్లడించారు. చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. బ్రిటిష్ వారి పాలన కు వ్యతిరేకంగా, విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించే లక్ష్యంతో 1905 ఆగస్టు 7న చారిత్రాత్మక స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని,ఈ ఉద్యమంలో చేనేతరంగం ప్రధాన భూమిక పోషించిందని గుర్తుచేశారు. ఈ చారిత్రక దినం ప్రాముఖ్యత ను దృష్టిలో ఉ ంచుకుని భారత ప్రభుత్వం 2015వ సంవత్సరంలో అధికారి కంగా ఆగస్టు 7ను జాతీ య చేనేత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. తరతరాలు గా తమ అద్భుతమైన నైపుణ్యంతో భారతీయ వస్త్ర కళను కాపాడుకు వస్తున్న చేనేత కార్మికులు మరియు కళాకారుల సేవలను గుర్తించి సన్మానించుకోవడం ఆనంద దాయకమన్నారు. వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక గ్రామీణ ఉపాధి కల్పిస్తున్న రంగాలలో చేనేత ఒకటని,ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఉప్పాడ వంటి ప్రాంతాల చేనేత చీరలు మరియు వస్త్రాలు జీఐ ట్యాగ్ను కలిగి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికుల లో అత్యధిక శాతం మంది మహిళలు ఉండటంతో,ఇది మహిళా ఆర్థిక సాధికారతకు ఎంతగానో తోడ్పడుతోందన్నారు. కేవలం సాంప్రదాయ డిజైన్లకే పరిమితం కాకుండా,నేటి యువ తను ఆకట్టుకునేలా ఆధునిక ఫ్యాషన్కు తగినట్లుగా డిజైన్లను మార్చడానికి ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సహి స్తున్నామని,ఆన్లైన్ మార్కెటింగ్ ద్వారా చేనేత ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్కు చేరవేయడానికి కృషిజరుగుతోందని వివరించారు. పిఠాపురం నియోజకవర్గం లో రూ.15 కోట్లతో పైలట్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్సీలు చేనేత రంగంలో గుర్తింపు పొందిన పలువురు ప్రముఖులను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి, పాడా పిడి శివరామప్రసాద్, తహశీల్దార్ వెంకట సుబ్బా రావు, ఎంపీడిఓ సలాట్ రాజు,వివిధ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భావవరం ఏలేరు ప్రాజెక్టు పరిధిలో విహారయాత్రలపై నిషేధం

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు -- జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథ రావు హెచ్చరిక




జగ్గంపేటఆగష్టు 8 జి ఎస్ బి వార్త : జగ్గంపేట మండలం భావవరం గ్రామంలోని ఏలేరు ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో విహారయాత్రలకు ఎటువంటి అనుమతులు లేవని, అక్కడ పర్యాటకుల సందర్శనను పూర్తిగా నిషేధించినట్లు జగ్గంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) టి.రఘునాథ రావు స్పష్టం చేశారు. శనివారం పోలీసులు ఈ ప్రాంతంలో నిషేధాన్ని తెలియజేస్తూ ప్రత్యేక హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘునాథరావు మాట్లాడుతూ.. సదరు పరివాహక ప్రాంతమంతా రిజర్వ్ ఫారెస్ట్ (అటవీ ప్రాంతం) పరిధిలోకి వస్తుందని, అందువల్ల లోపలికి ప్రవేశించేందుకు ఎవరికీ అనుమతి లేదని తేల్చి చెప్పారు. సుదూర ప్రాంతాల నుండి ఎవరూ కూడా ఇక్కడికి విహారయాత్రల కోసం రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసుల ఉత్తర్వులను, నిబంధనలను అతిక్రమించి అక్రమంగా ప్రవేశించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ నీటి ప్రాంతాలలో లోతైన, ప్రమాదకరమైన పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయని ఎస్ఐ గుర్తుచేశారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ నీటిలోకి దిగితే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, యువత తమ ప్రాణాలను ప్రమాదంలో పడేసుకోవద్దని, కావున దయచేసి ఎవరూ ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి రావద్దని ఎస్ఐ రఘునాథ రావు కోరారు.

# "ఎల్ నినో" జాగ్రత్తలు పాటించాలి...

## రైతులకు ఎమ్మెల్యే, శాస్త్రవేత్తలు సూచన




సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగులో జాగ్రత్తలు పాటించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో శనివారం "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ "ఎల్‌నినో" ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్వల్పకాలిక వరి రకాలను సాగు చేసుకోవడంతో పాటు నీటిని పొదుపుగా వినియోగించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో కలుపు, చౌడు సమస్యలు అధికమయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవ ఎరువులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సలహాలను పాటించాలని రైతులకు తెలిపారు. బోర్ల కింద, మెరక భూముల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేయాలని ఆయన సూచించారు. వరి సాగులో రైతులకు ఉన్న సందేహాలను కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డా. పి మునిరత్నం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం, కొన్ని సందర్భాల్లో అధిక వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆరు వ్యవసాయ ప్రాంతాలకు శాస్త్రవేత్తలను కేటాయించినట్లు తెలిపారు. గోదావరి డెల్టా ప్రాంతంలోని మండలాల్లో శాస్త్రవేత్తలు పర్యటిస్తూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. డా. సి. హెచ్. శ్రీనివాస్, పరిశోధన సహ సంచాలకులు, మారుటేరు మాట్లాడుతూ రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంటకు ఎకరాకు రూ.760 చొప్పున ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయే పరిస్థితుల్లో పంట బీమా రైతులకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం ఏలియాజర్ గారు ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో నీమాస్త్రం తయారీ విధానం, విత్తన గుళికల తయారీ విధానం తదితర అంశాలను రైతులకు వివరించారు. ఉండూరు గ్రామంలో రైతులు, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు కలిసి కొన్ని వ్యవసాయ భూకమతములను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డా. భవాని ప్రసాద్, డా. సీతారామ శర్మ, సమన్వయకర్త, ఏరువాక కేంద్రం, డా. రామభద్ర రాజు, డా. విశాలాక్షి, డా. సునీత, డా. సుజాత, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దుర్గాలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి, వంగపండు మురళీధర్, ఏఈవో లు, వీఏఏ లు, సామర్లకోట మండల తెదేపా అధ్యక్షులు మునిరెడ్డి శ్రీరాములు, సామర్లకోట రైతు సంఘం అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్ (బాబు), నీటి సంఘం అధ్యక్షులు కొప్పిరెడ్డి వీరస్వామి, బచ్చల వీర వెంకటరమణ, పేపకాయల సుబ్బారావు, సలాది తాతాజీ తదితర కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రంగనాగ్ చే సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ...

పెద్దాపురం, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి తాటిపర్తి, తిరుపతి, వడ్లమూరు, రాగంపేట గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రంగనాగ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె రామారావు, మొయిళ్ళ కృష్ణమూర్తి, రేలంగి బుజ్జి, కంటిబోయిన వెంకటేశ్వరరావు, కొమిరెడ్డి బుజ్జి, రేలంగి వెంకట్రావు, దేవల్ల సతీష్, ఏసుబాబు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి



సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తుమ్మల రామస్వామి బాబు, పలు ప్రాంతాలకు చెందిన చిన్నారులు పచ్చకామెర్ల వ్యాధితో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న వైద్యం, అవసరమైన మందుల లభ్యతపై ఆరా తీశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తీసుకునే ఆహారం, తాగే నీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, చికిత్స పొందుతున్న వారిలో కొంతమంది ఆరోగ్యం మెరుగుపడుతోందని వైద్యులు తెలిపారని అన్నారు.

రూ.70 కోట్లతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : సామర్లకోట, పెద్దాపురం పట్టణాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తుమ్మల రామస్వామి తెలిపారు. సుమారు రూ.70 కోట్లతో గోదావరి, ఏలేరు జలాలను సమన్వయం చేసి, వాటిని ఫిల్టర్ చేసి రెండు పట్టణాలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సామర్లకోట, పెద్దాపురం ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు కొంత సమయం పడుతుందని, ప్రజలు ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి సరోజ్ వాసు, పిట్టా జానకిరామారావు, టీడీపీ అధ్యక్షులు బదుగు శ్రీకాంత్, మంచెం సాయిబాబు, కంటే జగదీష్ మోహన్ ,యర్లగడ్డ రవిచంద్ర ప్రసాద, తుమ్మల ప్రసాద్, ఆసుపత్రి డైరెక్టర్ బొందల రామలక్ష్మి, మొటూరి నగేష్, అత్తిలి కృష్ణ, పెంకే వెంకటలక్ష్మి, బలుసు వాసు, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అస్వస్థతపై కూటమి నేతల అప్రమత్తత

## వార్డుల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు



సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : సామర్లకోటలో చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటనను కూటమి నాయకులు, వైద్య సిబ్బంది సీరియస్‌గా తీసుకున్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప ఆదేశాల మేరకు బాధిత వార్డుల్లో తక్షణమే అవసరమైన వైద్య సదుపాయాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెదేపా కౌన్సిలర్ బలుసు వాసు గౌడ చైర్మన్ బదుగు శ్రీకాంత్‌కు సూచించారు. ఈ మేరకు సామర్లకోటలోని 1, 11, 13వ వార్డుల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చినరాజప్ప స్వయంగా క్యాంపులను సందర్శించి ఏఎన్ఎంలు, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. చిన్నారులు అస్వస్థతకు గురికావడానికి పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మంచినీటి వల్లనా, లేక ఆయా వార్డులకు సరఫరా అయ్యే పైపులైన్లలో ఎక్కడైనా లీకేజీ ఏర్పడి నీరు కలుషితమవుతుందా అనే అంశాలపై మెడికల్ క్యాంపుల వద్ద సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, చిన్నారులకు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు పాటించాలని, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు బయట లభించే తినుబండారాలకు దూరంగా ఉండాలని ప్రజలకు వారు సూచించారు.

# మా సమస్యను పట్టించుకోండి

# మహాప్రభువు.కామరాజుపేట గ్రామ ప్రజలు

గోకవరం ఆగస్టు 8 జి ఎస్ బి వార్త : కామరాజుపేట గ్రామంలో సాకలిపేట దుర్గమ్మ గుడి వద్ద మురికి నీరు ఎటు వెళ్లి దారి లేక ప్రజల ఇళ్లలోనే మురికి నీరు నిలవడంతో ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలు రోడ్డు ఎక్కారు. ఈసందర్భంగా గ్రామంలో మహిళలు మాట్లాడుతూ దుర్గమ్మ గుడి వెనక భాగంలో చెరువు ఉండేదని ఆ చెరువును కాస్త నాయకులు కబ్జా చేసి చెరువును పూడ్చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలోనే చెరువును పూడ్చేయడంతో గ్రామం నుంచి వెళ్లే డ్రైనేజీ మురికి నీరు ఎటు వెళ్లేందుకు మార్గం లేక దుర్గమ్మ ఆలయం దగ్గర నుంచి గ్రామంలో సిసి డ్రైన్లో నీరు నిలవండి పోయి ఇళ్లల్లోకి వచ్చేస్తుందని వారు వాపోతున్నారు. ఇదే విషయంపై కామరాజుపేట గ్రామ పంచాయితీ అధికారులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు అనేక మార్లు తెలియపరిచిన కనీసం పట్టించుకునే పరిస్థితుల్లో వారు లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కబ్జాపై నిగ్గు తేల్చి గ్రామంలో సిసి డ్రైనేజీ నుంచి నీరు వెళ్లే మార్గం చూపించాలని గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



# చట్టాలపై అవగాహన పెంచుకుని , న్యాయ విజ్ఞానముతో జీవన సాగించాలి

## కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలూరు సుబ్రహ్మణ్యం



కాజులూరు (జిఎస్ బి వార్త) : ప్రజలకు తన వంతు సహాయం అందించాలనే మంచి ఉద్దేశ్యంతో, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గునిపే బాలాజీ ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం కాజులూరు మండలం పల్లిపాలెం లో న్యాయవాది గునిపే బాలాజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన పాల్గొని ప్రసంగించారు. సీనియర్ న్యాయవాది, బచ్చు రాజేష్ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకుని జీవించాలని సూచించారు. కాకినాడ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానల్ న్యాయవాది యడ్ల కుటుంబరావు న్యాయవాది మాట్లాడుతూ పేద ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ప్రతి జిల్లా ఆవరణలో న్యాయవాదులను పెట్టుకునే స్థోమత లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం కావాలంటే కాకినాడ జిల్లా కోర్టు ఆవరణలో గల మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వారిని సంప్రదించి న్యాయ సహాయం పొందాలని సూచించారు .ప్రజలందరికీ ఉపయోగపడే ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమం ఏర్పాటు చేసిన గునిపే బాలాజీ, హేమలత దంపతులను ప్రముఖులు సత్కరించారు. అనంతరం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలు, వృద్ధులకు, నూతన వస్త్రాలను ప్రముఖుల చేతుల మీదుగా అందించారు. రాయుడు విజయ భాస్కర్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగభూషణం, పులిదిండి శేఖర్,సదస్సులో కవి మధునాపంతుల సత్యనారాయణ , వెంటపల్లి రమేష్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# డీఎస్సీ అక్రమాలపై కోరుకొండ బస్టాండ్ వద్ద వైసిపి నాయకుల రిలేనిరాహార..



కోరుకొండ ఆగస్టు8 (జి ఎస్ బి వార్త) : డీఎస్సీ నిర్వహణలో ఆధారాలతో సహా తప్పు లు దొరికినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయ కపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క టీచర్ పోస్ట్ ను రూ.10 లక్షలు రూ.20 లక్షలకు బేరాలు సాగించిన ఆడియో వీడి యో టేపులు సైతం బయటకు వచ్చాయ న్నారు. డీఎస్సీలో తప్పు చేసారు కాబట్టే ఈ చంద్రబాబు ప్రభుత్వం భయపడుతుందన్నారు. సిబిఐ విచారణకు భయపడే ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియు తంగా ఇల్లే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాల పై దాడులకు ఈ ప్రభు త్వం తెగబడుతుం దన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, దాన్ని కూట మి పార్టీ అధికా రంలోకి రాగానే రద్దు చేశార న్నారు. మెగా డీఎస్సీ పేరుతో 3.5 లక్షల మంది నిరుద్యోగులను ఈ ప్రభు త్వం మెగా దగా చేసింద న్నారు. ఈ డీఎస్సీ నిర్వ హణలో ఎవరెవరు నింది తులుగా ఉన్నారని స్పష్టంగా తెలుస్తున్నప్ప టికీ అధికారాన్ని అడ్డంపెట్టి తప్పించు కుంటున్నారన్నారు. డీఎస్సీ అక్రమాలకు మంత్రి లోకేష్ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. మెరిట్ లిస్టులో తయారీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్, కాల్ లెటర్స్ పంపడం వంటి విషయాల్లో చంద్రబాబు రాజ్యాంగం నడిపించా రన్నారు. చంద్రబాబు కార్యక ర్తల కోసం డీఎస్సీ టీచర్ పోస్టులను అమ్మేసుకు న్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ వర్గానికి కష్టం వచ్చినా వారి పక్షాన వినదుగా నిలబడుతుందన్నారు. యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే డీఎస్సీ అక్రమాలపై నిరసన ర్యాలీలు, ఆందోళనలు చేపట్టమ న్నారు. లోకేష్ తప్పుచేసి కూడా రాజీనామా చేయ డం లేదన్నారు. సీఎం కుమారుడు అయితే తప్పులు చేసినా మినహా యింపు ఉ ంటుందా అని ప్రశ్నించారు. ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని నిరుద్యోగ భృతి చెల్లిం చాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మల్లాది విష్ణు పై కోడిగుడ్లు వేయిం చడం, మూత్రం నింపిన సీసాలను మహిళలపైకి విసరడం వంటి చర్యలకు పాల్పడడం మానుకోవాల న్నారు. అవసరమైతే ఈ మూత్రం సీసాలను లోకేష్ నెత్తి మీద పొయ్యాలని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులు అంటే ఈ ప్రభుత్వానికి చులకన భావం ఉందన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేస్తే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నా రు. వాటిని కాలరాస్తున్న చంద్రబాబు సర్కార్ ఢిల్లీ ఘటనను గుర్తుపెట్టుకుని ప్రవర్తించాలని సూచించారు. లేనిపక్షంలో నిరుద్యోగులు, విద్యార్థు లు తరఫున లోకేష్ రాజీనామా చేసేంతవరకు ఉద్యమిస్తామని రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడపా కనకరాజు, నక్క రాంబాబు, కర్రీ నాగేశ్వరరావు, అడపా హరి బాబు, గట్టి ప్రసాద్, కళ్యాణం రాంబాబు, నీరుకొండ బాబ్జి,గొల్లపల్లి ప్రవీణ్ కుమార్ ,నేతుల చిన్ని, పత్తి పాపారావు, పసుపులేటి బుల్లియా, కోడూరి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు భారీ స్పందన

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు లబ్ధిదారుల నుంచి భారీ స్పందన వచ్చింది. 7,340 ఇళ్లకు 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు ఆగస్టు 10వ తేదీ వరకు మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ గడువు విధించింది. ఆగస్టు 20వ తేదీ తర్వాత లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించనుంది. మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.58 లక్షల విలువైన లబ్ధిదారులకు ఇళ్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్‌ను పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. కుల, ఆదాయ సర్టిఫికెట్లు లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ ఏడాదిలోగా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనుంది. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో 7,340 ఫ్లాట్ల నిర్మాణం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

# 'డీసీ' మూవీ రివ్యూ

'డీసీ' మూవీ రివ్యూ నటీనటులు: లోకేష్ కనకరాజ్ – వామిక గబ్బి – సంజన కృష్ణమూర్తి – కస్తూరిరాజా తదితరులు సంగీతం: అనిరుధ్ రవిచందర్ ఛాయాగ్రహణం: ముకేష్ నిర్మాత: కళానిధి మారన్ రచన – దర్శకత్వం: అరుణ్ మాదేశ్వరన్ ఖైదీ.. విక్రమ్.. లియో.. కూలీ చిత్రాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్న తమిళ యువ దర్శకుడు లోకేష్ కనకరాజ్ హీరోగా నటించిన చిత్రం.. డీసీ. అరుణ్ మాదేశ్వరన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం తమిళ – తెలుగు భాషల్లో ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: దేవదాస్ (లోకేష్ కనకరాజ్) తన తల్లిని చంపిన వాళ్లను చంపి చిన్నతనంలోనే జైలుకి వెళ్తాడు. తిరిగొచ్చాక రౌడీగా మారిన అతను అనేక నేరాల్లో భాగం అవుతాడు. పోలీసుల ఆయుధాలను కొల్లగొట్టి.. ఒక ఎస్ఐని చంపిన కేసులో తనను వెతుకుతుండడంతో తన గ్యాంగుతో కలిసి అతను పారిపోతాడు. ఈ ప్రయాణంలో అతడికి వేశ్య అయిన చంద్ర (వామిక గబ్బి) పరిచయం అవుతుంది. ఈ పరిచయం ఎలాంటి పరిణామాలకు దారి తీసింది.. ఇంకో పక్క దేవదాస్ కోసం పోలీసుల గాలింపు ఎక్కడిదాకా వచ్చింది.. చివరికి దేవదాస్ – చంద్రల జీవితాలు ఏ తీరానికి చేరాయి అన్నది మిగతా కథ.

కథనం – విశ్లేషణ: సినిమా అంత గొప్పగా లేకపోయినా పాటల వల్ల ఆడేయడం ఒకప్పటి రోజుల్లో జరిగేది. చరిత్రలో అందుకు చాలా ఉదాహరణలే కనిపిస్తాయి. కానీ ఇప్పుడు అలాంటి మ్యాజిక్స్ జరగట్లేదు. అందుకు మారిన పరిస్థితులు.. ప్రేక్షకుల అభిరుచి కారణం. ఈ రోజుల్లో కేవలం మ్యూజిక్ వల్ల ఒక సాధారణమైన సినిమా కూడా మెరుగ్గా అనిపించడం చాలా అరుదే. ఆ అరుదైన జాబితాలో 'డీసీ' నిలుస్తుంది. ఈ సినిమా కథ గురించి చెప్పడానికి పెద్దగా ఏం లేదు. ఒక రౌడీ తన గ్యాంగుతో కలిసి ఒక నేరం చేసి పారిపోవడం.. అతణ్ని పోలీసులు వెంబడించడం.. రెండు వర్గాల మధ్య పోరాటం.. ఇలా చివరిదాకా ఒకటే పాయింట్ మీద నడుస్తుంది 'డీసీ' కథ. మధ్యలో ఈ కథలోకి హీరోయిన్ ఎంటరవుతుంది. ఇద్దరి మధ్య కూడా పెద్ద పెద్ద సీన్లేమీ ఉండవు. సినిమా అంతా ఒకరి మీద ఒకరు ఎటాక్ చేయడం.. కాల్పులు.. కత్తిపోట్లు.. రక్తపాతమే.. అంతకుమించి ఏమీ ఉండదు. అయినా సరే.. 'డీసీ' బోర్ కొట్టకుండా సాగిపోయేలా చేయడంలో అరుణ్ మాదేశ్వరన్ టేకింగ్ కొంత పాత్ర పోషిస్తే.. మేజర్ క్రెడిట్ అనిరుధ్ రవిచందర్ కే చెందుతుంది. ఏదో యజ్ఞం చేస్తున్నట్లుగా మామూలు బీజీఎం కొట్టలేదు అనిరుధ్ ఈ సినిమా కోసం. కేవలం బీజీఎం కోసం సినిమా చూడొచ్చు అని చెప్పే స్థాయిలో అతను విజృంభించాడు. సింపుల్ కథాకథనాలు.. పరిమిత పాత్రలతో 'డీసీ' కంటెంట్ పరంగా యావరేజ్ అనిపిస్తుంది కానీ.. అనిరుధ్ బీజీఎం ఈ సినిమా అనుభూతిని పెంచుతుంది. సినిమాలో ఒకే రకమైన సన్నివేశం రెండోసారి చూస్తే చిరాకొస్తుంది. కానీ 'డీసీ' సినిమాలో 70-80 శాతం సీన్లు ఒకేలా అనిపించినా పెద్దగా ఫ్రస్టేట్ అవ్వం. హీరో గ్యాంగ్ పోలీసుల మీద ఎటాక్ చేయడం.. లేదంటే పోలీసులు తన గ్యాంగ్ మీద దాడికి దిగడం.. సినిమా అంతా మళ్లీ మళ్లీ ఇవే సీన్లు చూస్తాం. ఒకసారి కత్తులు విజృంభిస్తే.. ఇంకోసారి తుపాకీల మోత మోగుతుంది. కానీ ఈ ఎటాక్ అన్నది మాత్రం కామన్. కానీ సన్నివేశాల్లో కనిపించని వైవిధ్యాన్ని.. తన బీజీఎంలో చూపించాడు అనిరుధ్. విపరీతమైన హింసతో ముడిపడ్డ సన్నివేశాలను రొమాంటిసైజ్ చేస్తూ అతను ఇచ్చిన బీజీఎం థీమ్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రేక్షకులను ఒక ట్రాన్స్ లోకి తీసుకెళ్లిపోయాడు అనిరుధ్ తన బీజీఎంతో. ఇక దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ హింసాత్మక సన్నివేశాలను కూడా పొయెటిక్ స్టయిల్లో తీశాడు. వయొలెన్స్ చాలా సన్నివేశాల్లో హద్దులు దాటిపోయినా సరే.. వేరే సినిమాల్లో కలిగే జుగుప్సాకరమైన భావన ఇందులో కలగదు. చాలా వరకు వయొలెన్సుకి బలమైన రీజన్ ఉండడంతో పాటు టేకింగ్–బీజీఎం చాలా స్టైలిష్ గా సాగడం




వల్ల ఆ సీన్లు వర్కవుట్ అయ్యాయి. దాదాపు రెండున్నర గంటల నిడివి ఉన్న 'డీసీ'లో ప్రేక్షకులు కొంచెం కొత్తదనం ఫీలయ్యేది హీరోయిన్ పాత్ర ప్రవేశంతోనే. వేశ్యాగృహాల్లో మగ్గే అమ్మాయిల బ్యాక్ స్టోరీలు ఎప్పుడూ ఒకేలా ఉంటాయి. ఇందులో కూడా భిన్నమేమీ కాదు. కాకపోతే హీరోయినే వేశ్య కావడం.. ఆమెలోని భావోద్వేగ కోణాన్ని చాలా బాగా ప్రెజెంట్ చేయడం.. వామిక బాగా నటించడం.. తనతో ముడిపడ్డ కొన్ని క్రేజీ సీన్లు–డైలాగుల వల్ల సినిమాలో ఆ పాత్ర ప్రత్యేకతను చాటుకుంది. ఇక గ్యాంగ్ స్టర్ పాత్రలో లోకేష్ కనకరాజ్ ను చూడడం కూడా కొంచెం కొత్తగా అనిపిస్తుంది. అంతర్ముఖుడైన రౌడీ పాత్రకు అతను సూటయ్యాడు. ఆ పాత్ర కూడా బాగానే పండింది. ఈ రెండు పాత్రల మధ్య కెమిస్ట్రీ కూడా వర్కవుట్ అయింది. ఈ రెండు ప్రధాన పాత్రలే సినిమాను తమ భుజాల మీద నడిపించాయి. ఎక్కువ నాటకీయత లేకుండా పాత్రలను.. సన్నివేశాలను మలిచిన విధానం బాగుంది. ఐతే కథ ఎక్కడా సర్ప్రైజింగ్ గా అనిపించదు. సినిమాలో ఎక్కువ పరిణామాలేమీ జరిగిపోవు. ఒకే లైన్ మీద మామూలుగా సాగిపోతుంటుంది. కానీ రొటీన్ సీన్లనే సాంకేతిక హంగులు జోడించి అందంగా ప్రెజెంట్ చేయడం వల్ల వాటితో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. కేవలం స్టైలిష్ టేకింగ్–బీజీఎం కోసం.. ప్రధాన పాత్రధారుల పెర్ఫామెన్స్ కోసం 'డీసీ'పై ఒక లుక్కేయొచ్చు. నటీనటులు: లోకేష్ కనకరాజ్ నటుడిగా అదరగొట్టేశాడు అని చెప్పలేం కానీ.. దేవదాస్ పాత్రకు సూటయ్యాడు. పెద్దగా హావభావాలు పలికించకుండా సీరియస్ గా కనిపించే పాత్రలో అతను ఒదిగిపోయాడు. తన గెటప్.. బాడీ లాంగ్వేజ్ ఆ పాత్రకు బాగా కుదిరాయి. సినిమాలో షో స్టీలర్ అంటే వామిక గబ్బినే. కథలోకి లేటుగా ఎంట్రీ ఇచ్చినా సరే.. అదిరిపోయే పెర్ఫామెన్సుతో ప్రేక్షకులను కట్టిపడేసింది వామిక. ఇలాంటి పాత్రను అందరూ ఒప్పుకోరు. ఒప్పుకున్నా నటనతో మెప్పించలేరు. కానీ వామికలోని పెర్ఫామర్ ఈ పాత్రను మరో స్థాయిలో నిలబెట్టింది. కాసేపే కనిపించిన సంజన కృష్ణమూర్తి తన అందంతో ఆకట్టుకుంది. హీరోను వెంటాడే పోలీస్ ఆఫీసర్ పాత్రలో చేసిన నటుడు బాగా చేశాడు. హీరో గ్యాంగులోని పాత్రధారులు.. అలాగే సేట్ క్యారెక్టర్ చేసిన నటుడు కూడా ఆకట్టుకున్నారు. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'డీసీ'కి తిరుగులేదు. ముందే అన్నట్లు అనిరుధ్ తన బీజీఎంతో ఈ సినిమాకు ప్రాణం పోశాడు. అతడి కెరీర్లోనే ప్రత్యేకంగా నిలిచిపోయే చిత్రాల్లో ఇదొకటి. అంతగా డ్యూటీ చేశాడతను. ముకేశ్ ఛాయాగ్రహణం కూడా చాలా బాగా సాగింది. సన్ పిక్చర్స్ ప్రమాణాలకు తగ్గట్లే నిర్మాణ విలువలు ఉన్నాయి. అరుణ్ మాదేశ్వరన్ రైటింగ్ కంటే టేకింగ్ ఆకట్టుకుంటుంది. ఒక మామూలు కథనే అందంగా తెరపై ప్రెజెంట్ చేశాడు. దర్శకుడి అభిరుచిని చాటే సన్నివేశాలు చాలానే ఉన్నాయి సినిమాలో. ముఖ్యంగా తొలిసారి తన గది దాటి బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టిన వేశ్య భావోద్వేగాన్ని చూపించే సన్నివేశాల్లో దర్శకుడి మార్కు కనిపిస్తోంది.

## ప్రీమియర్స్ తోనే రికార్డు సృష్టించిన కొరియన్ కనకరాజు.. సూపర్ హిట్ గ్యారెంటీ?




గత కొంతకాలంగా సరైన సక్సెస్ లేక సతమతమవుతున్న మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన తండ్రి నాగబాబు ప్రధాన పాత్ర పోషించిన హ్యాండ్సప్ అనే చిత్రంలో బాల నటుడిగా నటించి.. తన కెరీర్ ను మొదలుపెట్టిన వరుణ్ తేజ్.. మళ్లీ 2014లో తొలిసారి ముకుంద సినిమాతో హీరోగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత కంచె , లోఫర్, మిస్టర్ , ఫిదా, తొలిప్రేమ, అంతరిక్షం, ఎఫ్ 2 ఇలా పలు చిత్రాలు చేస్తూ హీరోగా నిలదొక్కుకున్నారు. ఇకపోతే వరుస చిత్రాలు చేస్తున్నారు కానీ స్టార్ హీరో రేంజ్ లో అయితే ఈయన ఖాతాలో సూపర్ హిట్ ఒకటి కూడా పడలేదని చెప్పాలి. బాలీవుడ్‌లో తెలుగు నిర్మాతల తెలివైన అడుగులు దీంతో ఎలాగైనా సరే మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్న వరుణ్ తేజ్.. ఏకంగా తన కెరీర్లో తొలిసారి జానర్ మార్చి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇండో కొరియన్ బ్యాక్ డ్రాప్ లో హారర్ కామెడీ మూవీగా కొరియన్ కనకరాజు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆగస్టు 6వ తేదీన ప్రీమియర్స్ పడగా.. ఈ ప్రీమియర్స్ తో ఈ సినిమా సరికొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ సినిమాకి వస్తున్న ఆదరణ చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం 125 షోలను ప్లాన్ చేయగా.. అందులో ఏకంగా 100 షోలు హౌస్ ఫుల్ కావడం గమనార్హం. ముఖ్యంగా వరుణ్ తేజ్ కెరియర్ లోనే ఈ సినిమా ప్రీమియర్ తో అతిపెద్ద ఓపెనింగ్ అందుకుంది అని చెప్పవచ్చు. వరుణ్ తేజ్ ఈ సినిమాలో డ్యూయల్ రోల్ పోషించారు. అమాయకుడైన అనంతపురం యువకుడిగా ప్రేక్షకులను ఆకట్టుకున్న వరుణ్ తేజ్.. మరొకవైపు క్రూరమైన కొరియన్ మాఫియా డాన్ ఆత్మగా కూడా ఆకట్టుకున్నారు. నిజానికి అటు రాయలసీమ యాస, ఇటు కొరియన్ భాష రెండు వరుణ్ తేజ్ కి కొత్త అయినా.. అందులో ఆయన చాలా లీనం అయిపోయారనే చెప్పాలి. ముఖ్యంగా కథలోని మలుపులు, వినోద భరిత అంశాలు, హారర్ చాలా అద్భుతంగా పండించారు. దర్శకుడు మేర్లపాక గాంధీ దర్శకత్వ నైపుణ్యం పై సినిమా చూసిన ఆడియన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. సత్య కామెడీ చాలా ప్రత్యేకంగా నిలిచింది. అంతేకాదు వరుణ్ తేజ్ – సత్య మధ్య వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను థియేటర్లలో కడుపుబ్బా నవ్వించాయి. వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఈ కొరియన్ కనకరాజు సినిమాకి ఎక్కడ చూసినా సానుకూల స్పందన రావడంతో తమ వ్యూహం ఇంత పెద్ద విజయం సాధించడం చూసి అటు నిర్మాతలు సైతం ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. పైగా శని, ఆదివారాలు సెలవులు కావడంతో ఈ సినిమాకు కలెక్షన్స్ మరింత కలిసొచ్చే అవకాశాలు కల్పిస్తున్నాయి. పైగా ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్లో చేరాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇందులో రితిక నాయక్ హీరోయిన్ గా నటించగా.. ఈ చిత్రాన్ని ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్, యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై రాజీవ్ రెడ్డి , సాయిబాబా జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రానికి ఎస్.తమన్ సంగీతం అందించారు. ప్రీమియర్ తోనే మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ సినిమా మొదటిరోజు ఏ రేంజ్ లో కలెక్షన్స్ రాబడుతుందో చూడాలి

## విజయ్ ఫ్యామిలీకి గుడ్ న్యూస్?.. సంగీత డివోర్స్ పిటిషన్ వెనక్కి!

తమిళనాడు రాజకీయాల్లో, అలాగే సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరియు ఆయన సతీమణి సంగీతల విడాకుల వ్యవహారంలో ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. గత కొన్ని నెలలుగా కోర్టు పరిధిలో ఉన్న విడాకుల పిటిషన్‌ను సంగీత వెనక్కి తీసుకున్నట్లు ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇటీవల ఆయన కుమారుడు విజయ్ గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. ఈ పరిణామంతో విజయ్ అభిమానుల్లో సరికొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ అంశానికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. గత ఆరేడు నెలలుగా తమిళనాడు సినీ, రాజకీయ వర్గాల్లో విజయ్ – సంగీతల దాంపత్య జీవితంపై రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా ఎన్నికల సమయానికి ముందు సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడం అప్పట్లో పెద్ద సంచలనంగా మారింది. ఇక దీంతో వీరి కుటుంబంలో విభేదాలు వచ్చాయని, ఇక వీరిద్దరూ విడిపోవడం ఖాయమనే ప్రచారం ముమ్మరంగా జరిగింది. కోర్టు కేసు కొట్టివేత ప్రచారం: ఇక తమిళనాడులోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమె తాజాగా ఉపసంహరించుకున్నారనే వార్త వైరల్ అవుతోంది. భర్తపై పెట్టిన పిటిషన్‌ను వాపసు తీసుకుంటున్నట్లు తెలుపడంతో న్యాయస్థానం ఈ విడాకుల కేసును అధికారికంగా కొట్టేసిందని ప్రచారం జరుగుతోంది. దీంతో విజయ్ ఫ్యామిలీకి మరియు ఆయన అభిమానులకు ఇది ఒక రకంగా ఊరట కలిగించే వార్తగానే చెప్పుకోవచ్చు. 27 ఏళ్ల బంధంలో ఊహించని మలుపు: విజయ్, సంగీత 1999లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుదీర్ఘంగా 27 ఏళ్ల పాటు ఎంతో అన్యోన్యంగా సాగిన వీరి వైవాహిక జీవితంలో సరిగ్గా విజయ్ రాజకీయ ప్రయాణం ఊపందుకుంటున్న సమయంలో ఈ వివాదం రావడం తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఇప్పుడు మనస్పర్థలు తొలిగిపోయి ఇద్దరి మధ్య రాజీ కుదిరిందని, మళ్లీ కలిసిపోయారని టాక్. అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే: సంగీత తన విడాకుల పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఇరువైపుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం ఇవన్నీ మీడియా మరియు సోషల్



మీడియా వర్గాల్లో వస్తున్న ఊహాగానాలు మాత్రమే. కాబట్టి ఈ విషయంలో క్లారిటీ రావాలంటే దంపతుల నుంచి లేదా వారి న్యాయవాదుల నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడక తప్పదు. ఏదేమైనా చాలా కాలంగా సాగుతున్న ఈ విడాకుల వివాదానికి ఎండ్ కార్డ్ పడి, విజయ్ – సంగీతలు మళ్లీ కలిసి ఉంటే అభిమానులకు అంతకంటే గుడ్ న్యూస్ మరొకటి ఉండదు. ఒకవేళ విడాకుల పిటిషన్ ఉపసంహరణ వార్త నిజమే అయితే, విజయ్ కుటుంబంలో మళ్లీ సంతోషాలు వెల్లివిరిసినట్లే. త్వరలోనే ఈ వ్యవహారంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Look What's Affected By Climate Change, Global Warming



Ooty: Come Wednesday August 12, the world will observe World Elephant Day to garner support to conserve elephants, the gentle giants whose connection with the human race from ancient times is well known. Elephant is not only majestic but it symbolises power, intelligence, wisdom and social bonding. The presence of elephant brigades in the ancient kingdoms would reveal its close connectivity with the human race.

Sadly, due to various reasons, ecological issues, habitat loss and anthropological pressures, elephants are now forced to live within the existing forest limits, though a comparatively smaller space, to thrive, to carry on their biodiversity duty and sustain the survival of its species. Though elephant conservation is being done in a laudable way nowadays as the present human race has realised the need to conserve elephants, in the present decade, the question being asked is whether global warming and climate change will impact the elephant population and its survival? Or will it distress the psychology of the jumbos that will force them to find ways and means to look for avenues for survival that may lead to human-elephant conflict in new areas?

For this, Dr. B. Ramakrishnan, head of the Department of Wildlife Biology at the Government Arts College here, who is also the member of the International Union for Conservation of Nature Species Survival (IUCN/SSC) Commission Asian Elephant Specialist Group, said global warming and climate change factor already appear to have traumatised the wild jumbos to a certain extent as the recent incidents of untimely migration, movement of wild jumbos into newer areas along the jungle peripheries and emerging human-elephant conflict vindicate.

"The major impact of global warming and climate change factors are the temperature extremities and heavy rainfall in a short time, disturbance to the uniformity in rainfall pattern in different seasons and prolonging drying weather. As the elephants feed mostly on well-grown, fresh grass, as it would supply essential nutrition to the jumbos, the disturbances in rainfall pattern and missing uniformity in rainfall in a given area ultimately affects the growth of the grass, besides the availability of water inside the woods. When the availability of palatable food is missing in the given patch of forest, the elephant herd will try to move to areas where palatable food and water are available," he explained.

"In a way, this will make the elephants stray into human habitations as elephant palatable crops in the farmlands will charm the jumbos to newer avenues. This will often result in the jumbos turning crop-raiders and ultimately leading to human-elephant conflict issues that make conservation task more challenging. In fact, the climate change factor is the reason why there is early migration of elephants as in recent times it was noticed that jumbos from Mudumalai jungles in the Nilgiris landed in the Thengumarahada limits, near Bhavanisagar, in early December, though usually jumbos migrate to Thengumarahada jungles in February," he pointed out. It is a fact that the climate change factor has begun to impact the routine lifestyle of the wild elephants. A lot of studies need to be done to address the issue and draw new era conservation plans to conserve the elephants in the backdrop of global warming and climate change, he added.

## IAF Wing Commander Arrested for Allegedly Leaking Defence Information

New Delhi: Indian Air Force officials said that a Wing Commander of the Force had been arrested for allegedly being "honey-trapped" through social media by Pakistani intelligence operatives. Officials say the officer was under active surveillance and has now been handed over to the law enforcement agencies. The Indian Air Force reaffirmed its zero tolerance for such offences under the Official Secrets Act. IAF officials said, "He was under active surveillance and was handed over to the suitable law enforcement agencies. Due to proactive measures, he was caught. The IAF has zero tolerance for such activities." According to Delhi Police sources, the Wing Commander of the Indian Air Force was arrested for allegedly leaking sensitive defence-related information and is currently in judicial custody. The officer has been booked under provisions of the Official Secrets Act for allegedly sharing classified information and confidential documents related to defence. According to sources, the IAF officer allegedly fell victim to a honey trap orchestrated by Pakistani intelligence operatives. He is also accused of installing data-stealing software on a colleague's mobile phone in an alleged attempt to gain control of the device. The officer was arrested after the IAF intelligence wing shared specific inputs related to the case with Delhi Police, sources said. Further investigation is underway.

According to sources, the IAF officer allegedly fell victim to a honey trap orchestrated by Pakistani intelligence operatives. He is also accused of installing data-stealing software on a colleague's mobile phone in an alleged attempt to gain control of the device. The officer was arrested after the IAF intelligence wing shared specific inputs related to the case with Delhi Police, sources said. Further investigation is underway. Last year, a resident of Alwar was arrested for allegedly spying for Pakistan's intelligence agency ISI, police said. Rajasthan Police stated that a surveillance operation was being carried out post Operation Sindoor in the state. During a surveillance operation in the cantonment area of Alwar, the activities of Mangat Singh were found to be suspicious. The accused was allegedly honey-trapped by a female Pakistani handler posing under the pseudonym Isha Sharma, who offered her money in exchange for cooperation, police said. He was in touch with Pakistani handlers for the past two years through social media platforms, they added.

## Amarnath Yatra Suspended from Jammu Amid Inclement Weather




Jammu: The Amarnath Yatra was suspended from Jammu on Saturday amid inclement weather, a forecast of heavy rain over the next few days and a decline in pilgrim arrivals, officials said. No fresh batch of pilgrims was allowed to leave the Bhagwati Nagar base camp for the Kashmir Valley this morning, they said. Officials said the administration is monitoring the situation and will review the movement of pilgrims based on the weather and the condition of the Jammu-Srinagar national highway, the only all-weather road linking Kashmir with the rest of the country. More than 4.75 lakh pilgrims have so far visited the 3,880-metre-high holy cave shrine of Amarnath in the Kashmir Himalayas since the Yatra began on July 3. The 57-day pilgrimage is scheduled to conclude on August 28, coinciding with Raksha Bandhan. According to an advisory issued by the local Meteorological Department, heavy to very heavy rain is likely at isolated places in the Jammu region, with the possibility of flash floods and landslides till August 11. Despite light to moderate rain early Saturday morning, traffic on Jammu-Srinagar national highway was plying smoothly, officials said.

## J&K Police Raid Multiple Valley Locations in Terror Crackdown



Srinagar: The Jammu and Kashmir Police counter-intelligence wing raided five districts in the valley on Saturday to crack down on suspected terror-related activities, online misuse and alleged radicalisation networks, officials said. Officials said the raids in Kupwara, Baramulla, Anantnag, Shopian and Bandipora were carried out in connection with FIR number 03/2023 registered at Police Station CIK, Srinagar, under Sections 505 and 153-A of the Indian Penal Code (IPC), and Sections 13 and 18 of the Unlawful Activities (Prevention) Act. They said electronic devices and other incriminating material were recovered and seized during the searches, which will be sent for forensic examination to further the investigation.

## US Senate Clears Russia Sanctions Bill, Eyes 100% Tariffs on India

Washington: The US Senate voted overwhelmingly to approve a bill to punish Russia and key buyers of its petroleum products, such as China and India, claiming that such trade helps fuel the Ukraine war. The bill, renamed the Lindsey O. Graham Sanctioning Russia and Iran Act of 2026, was approved by the Senate by an 86-11 vote. It allows President Donald Trump to impose 100 per cent tariffs on goods from countries that are top five importers of Russian oil and gas. At present China, India, Azerbaijan, Hungary and Slovakia are top five importers of oil and gas from Russia. In addition to Russia sanctions, the bill would extend till 2031 the expiration date of the Iran Sanctions Act of 1996, which penalises companies that invest in Iran's energy sector. The bipartisan bill was championed by Republican senator Lindsey Graham, who passed away on July 11, and Democrat Richard Blumenthal. After Graham's sudden death following a trip to Kyiv, leaders across the aisle moved with renewed vigour to ensure passage of the bill and honour the late Senator's legacy as an ally of Ukraine. "This bill forces those primary countries keeping Russia's economy afloat to make a simple yet critical choice – a choice between doing business with America or buying cheap Russian energy," said Darline Graham, the late senator's sister who was appointed to his seat after his death.

వార్త
09-08-2026

# 50 మంది లబ్ధిదారులకు రూ.30.79 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం:(జిఎస్ బి వార్త) : పేద ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన 50 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 30,79,864 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి సుభాష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఖరీదైన వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో అందిన ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం – ప్రభుత్వ బాధ్యత... ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, వి.వి.ఎస్.ఎన్. చౌదరి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ బంగారు చిన్న శోభనాద్రి సత్రంఆధ్వర్యంలో ప్రతి శనివారం ఉచిత హోమియో చికిత్స



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ శ్రీ బంగారు చిన్న శోభనాద్రి సత్రం లో ప్రతి శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఉచిత హోమియో మందు ఇవ్వబడుతుందని చైర్మన్ ధర్మకర్తల మండలి ఆట్ల సత్యనారాయణ, కార్యనిర్వాహక అధికారితెలిపారు. వైద్యులు పర్యవేక్షణలో పరీక్షలు చేసి దానికి సంబంధించి ఉచిత హోమియోపతి మందు ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కాకినాడ ప్రజలకు తెలిపారు.

# మృతి చెందిన కాళ్ల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటిబాబు



గోకవరం ఆగస్టు 8 జి ఎస్ బి వార్త : జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంపయర్రంపాలం గ్రామం వాస్తవ్యులు కాళ్ళ వీర వెంకట సత్యనారాయణ గారు ఇటీవల రోడ్ యాక్సిడెంట్ గురై మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించిన జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారు, బండారు రాజా గారు, దొడ్డ విజయ్ గారు, మరియు గ్రామ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు గొడుగుల పంపిణీ..

కోరుకొండ ఆగస్టు8 (జి.ఎస్.బి వార్త) : రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వర్షాలు పడాల్సిన సమయంలో తీవ్రమైన ఎండలు కాస్తుండటంతో గొర్రెల, మేకల కాపరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి నరసాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పెదపాటి భీమరాజు వారికి ఉచితంగా గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా భీమరాజు మాట్లాడుతూ... ఎండల ప్రభావం వల్ల కాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి రక్షణ కోసమే ఈ గొడుగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం, వరుణ దేవుడు ఇప్పుడైనా కరుణించి మంచి వర్షాలు కురిపించాలని, తద్వారా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులను, పాడిపంటలను ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పీత శ్రీనుబాబు పెదపాటి సాయి గ్రామస్తులు ఉన్నారు.



# సమాజ సేవకులు రోటరీ సభ్యులు: టిక్కు

## గోల్డెన్ జూబ్లీ క్లబ్ లో 10 మంది సభ్యులు చేరిక
## హర్షద్వానాలతో స్వాగతం పలికిన క్లబ్ సభ్యులు



కాకినాడ ఆగస్టు 8(జిఎస్ బి వార్త) : సమాజ అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటిని తీర్చడంలో రోటరీ సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్ సత్యనారాయణ (టిక్కు )అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం ప్రెసిడెంట్ డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన రోటరీ క్లబ్ లో జరిగింది. మెంబర్షిప్ మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన జ్యోతిని పి డి జి లు టిక్కు, డాక్టర్ ఎస్ వి ఎస్ కలిసి ప్రజ్వలన చేశారు. అనంతరం మెంబర్షిప్ కమిటీ చైర్మన్ ప్రముఖ ఆడిటర్ తాళ్లూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఉద్యోగ, వ్యాపార, నిర్మాణ, సాంకేతిక రంగాలకు చెందిన ప్రముఖులు పదిమంది కొత్తగా గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని వారి పేర్లను చదవగా వారందరికీ రోటరీ పిన్నులను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్లు ఎల్ సత్యనారాయణ( టిక్కు) డాక్టర్ ఎస్ వి ఎస్ రావులు అందజేశారు. వారందరూ వ్యక్తిగతంగా సమావేశంలో ప్రసంగిస్తూ వ్యక్తిగత పరిచయం చేసుకున్నారు. కొత్తగా సభ్యత్వం స్వీకరించిన సభ్యులు డాక్టర్ సఖి రెడ్డి వెంకట వీర్, డాక్టర్ టి వెంకట భార్గవ్, సీతాల వెంకటనారాయణ, ఎస్ జోగేశ్వరరావు, కే కృష్ణ బాబు, కె ఏ నరేష్ రెడ్డి, పి అశోక్ కుమార్, వి వెంకట నరేష్ ,తిరుమల శెట్టి సూరిబాబు ,మేడపాటి భాస్కర చంద్ర రెడ్డి ప్రబుతులు ఉన్నారు. ఇటీవల వేలంగి గ్రామంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన 20 మంది ప్రముఖ వైద్యుల సహకారంతో మెగా మెడికల్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడమే కాక పలు గ్రామాల ప్రజలకు అత్యధిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన క్లబ్ ఉపాధ్యక్షులు డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్నను ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిక్కు మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక శాశ్వత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మందికి ప్రయోజనం చేకూరుస్తున్నారని కొనియాడారు. రోటరీ సభ్యులుగా సంఘటితంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే వాటి ప్రయోజనాలు ఏ విధంగా ఉంటాయో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ నిదర్శనం అన్నారు. పి డి జి డాక్టర్ ఎస్ వి ఎస్ రావు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలకు పైగా అనేక కార్యక్రమాలు క్లబ్ పర్యవేక్షణలో అద్భుత కార్యక్రమాలు నిర్వహించడానికి సభ్యత్వమే నిదర్శనం అన్నారు. కొత్తగా సభ్యులను చేర్పించాల్సిన అవసరం ఉందని వారి ద్వారా రానున్న కాలంలో మరింత పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి సమాజానికి తమ వంతు బాధ్యతను నెరవేర్చుకోవలసిన అవసరం ఉందని ఆయన సూచించారు. అందుకే తన కుమారుడు డాక్టర్ వీర్ ను క్లబ్ సభ్యునిగా ఆహ్వానించడం జరిగిందని డాక్టర్ రావు గుర్తు చేశారు . క్లబ్ కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి మాట్లాడుతూ క్లబ్బులో నూతనంగా చేరిన వ్యక్తులకు స్వాగతం పలుకుతూ మీ మీ రంగాల ద్వారా సమాజానికి సేవ చేయడానికి ఉత్తమమైన వేదిక రోటరీ గోల్డెన్ జూబ్లీ అని అన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమందికి సకాలంలో రక్తాన్ని అందించి కొత్త జీవితాన్ని అందించిన ఘనత సభ్యులకు దాతలకు చెందుతుందని ఆయన అన్నారు. అదే విధంగా రోటరీ వృద్ధాశ్రమం ద్వారా మహిళలకు ఉత్తమ జీవితాన్ని కల్పిస్తున్న ఘనత కూడా తమ క్లబ్ కి దక్కుతుందని వీటిని అన్నిటిని సాధించడానికి సభ్యుల సహకారమే ప్రధాన కారణమని మాచారెడ్డి చెప్పారు. వ్యక్తిగా చేయలేని సేవ సమిష్టిగా చేస్తే దాని ఫలితం అనంతంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వడ్డాది ఆదిత్య తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసత్యదేవుని "తిరుచ్చి" ప్రాకారసేవ.



అన్నవరం,(జి ఎస్ బి వార్త),ఆగస్టు – 8 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని తిరుచ్చి ప్రాకార సేవ శనివారం ఉదయం 10 గంటలకు వైభవంగా నిర్వహించారు. ముందుగా అర్చకులు దత్తాత్రేయ శర్మ శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఏఈఓ భాస్కర్ కొబ్బరికాయ కొట్టి మొదలెట్టారు. కార్యక్రమంలో అర్చకులు దత్తాత్రేయ శర్మ,వేధపండితులు చిట్టి శివ, గొల్లపల్లి ఘనాపాటి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పు కాపులకు త్వరలోనే ఓబిసి రిజర్వేషన్

## -సంఘీయులకు భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 08** :ఉత్తరాంధ్ర మినహా మిగిలిన జిల్లాలోని నివసిస్తున్న తూర్పు కాపులకు తొందర్లోనే ఓబిసి రిజర్వేషన్ కల్పించే దిశగా చొరవ తీసుకుంటానని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపుర రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లో మంత్రి రామ్మోహన్ నాయుడుని అఖిలభారత తూర్పుకాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు జేఏసీ రాష్ట్ర చైర్మన్ గిరడా అప్పలస్వామి, ఏపీ ఓబిసి సాధన కమిటీ రాష్ట్ర చైర్మన్ పల్లా వెంకటరావు, రాష్ట్ర కోఆర్డినేటర్ కలిశెట్టి అచ్చంనాయుడు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాయి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వలిరెడ్డి సత్యనారాయణ భవాని, తూర్పుగోదావరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పాక నాగేశ్వరరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ పై సుధీర్ఘ చర్చ జరిగింది. భారత పార్లమెంట్ లో బిల్ పెట్టి జీవో జారీ చేసేలా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కావాలని కోరుతూ వినతి పత్రానిచ్చారు. కొన్ని దశాబ్దాలుగా అన్యాయానికి గురౌతున్న తూర్పుకాపు విద్యార్థినీ, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి తొందర్లోనే ఓబీసీ రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# కూటమితో రెండేళ్ల పరిపాలన ప్రజా సంక్షేమం, అభివృద్ధి

## ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వశీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పాలన కొనసాగిస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 29 వ డివిజన్ నందు శనివారం "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమ విజయాలు, ప్రజా పాలన -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని, ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, కో.క్లస్టర్ ఓలేటి రత్నసాగర్, చింతలపూడి రవికుమార్, చొల్లంగి వీరబాబు, డివిజన్ ఇంచార్జ్ అమలకంటి బలరాం, కోఇన్చార్జ్ చింతలపూడి మణికంఠ, గంజి గోపి, పినిశెట్టి శ్రీనివాసరావు, కంటస్ఫూర్తి శ్రీరామచంద్ర, చింతలపూడి రవికుమార్, కరకవలస పద్మావతి కోనా పద్మావతి, బెక్కం ఉమా, గుల్లపూడి మంగ దుర్గ, పట్నాల సూర్య ప్రకాష్, చెక్కపల్లి బుజ్జి, బండి బుజ్జి, తమ్మన ఉదయభాను, కోనకల్ల యువరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోలంకలో దుర్గాదేవి అమ్మవారికి సారె



కాజులూరు( జి.ఎస్.బి వార్త) ఆగస్టు 8 : కాజులూరు మండలం కోలంక గ్రామంలో ప్రసిద్ధి పొందిన కోలంక దుర్గా అమ్మవారి దేవాలయంలో కోలంక గ్రామానికి చెందిన ఆడపడుచులు, భక్తులు, ప్రజలు అందరూ కలిసి దుర్గా అమ్మవారికి సారె (పట్టుచీర, పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యం) పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, మరెళ్ళ నాగేశ్వరరావు, దూడల రామగంగారావు,బొండా సూర్యనారాయణ,బొండా పదరాజు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ నేరేళ్ళమ్మతల్లికి ఆషాడం "సారె"

## సారెతో గ్రామంలో ఊరేగింపు




అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 8 : కాకినాడ జిల్లా, అన్నవరం గ్రామదేవతగా పూజింపబడుచున్న శ్రీ నేరేళ్ళమ్మవారికి శనివారం స్థానిక "ఒంటర్ల వనితలు"ఘనంగా "సారె" సమర్పించారు. మంగళద్రవ్యాలు,వివిధ రకాల పిండివంటలు,ఫల,పుష్పాలతో కూడిన పవిత్ర సారెను మహిళలు శిరస్సున ధరించి మంగళవాయిద్యాల నడుమ గ్రామమంతా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా స్థానిక ఒంటర్ల రామాలయం వద్ద సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళా భక్తులంతా, అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, వివిధ రకాల ఫలాలు, పిండివంటలతో కూడిన సారె బిందెలను శిరస్సున ధరించి ఊరేగింపుగానేరేళ్ళమ్మవారి ఆలయానికి తోడ్కొని వెళ్ళి అమ్మవారికి సమర్పించారు. ఆలయ పూజారి అమ్మవారి తరపున సారెను స్వీకరించారు. లోకరక్షణార్థం, రైతాంగం వృద్ధి కోసం, పాడిపంటలతో ప్రజలు సుఖఃసంతోషాలతో జీవించాలని, అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన ఆషాడమాసంలో సారె ను సమర్పించి వేడుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ ఆనవాయితీని, సాంప్రదాయాలను కొనసాగిస్తూ సారె సమర్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన కుంకుమ పూజలలో మహిళలంతా పాల్గొన్నారు. కార్యక్రమంలో వందలాది మంది ఒంటరి కులానికి చెందిన మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కపిలేశ్వరపురంలో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ జిల్లా వేడుకలు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 08** : 12వ జాతీయ చేనేత దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు వీవర్స్ సర్వీస్ సెంటర్, విజయవాడ మరియు చేనేత – జౌళిశాఖ, కాకినాడ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామంలో ఉన్న శ్రీ గణపతి చేనేత సహకార సంఘం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్ వేగుల్ల లీలాకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ, చేనేత క్లస్టర్ అభివృద్ధి అధికారులు బి.టి. నాయుడు, ఎస్.వి. ఫణిబాబు, వీవర్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ ప్రతినిధి జి.వి. నాగేశ్వరరావు, గణపతి చేనేత సంఘం అంగర మేనేజర్ కొలువుల సుబ్బారావు పాల్గొన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా చేనేత కార్మికులు అంగర గ్రామంలోని సంఘం ప్రాంగణం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో ముఖ్య అతిథి వేగుల్ల లీలాకృష్ణ మాట్లాడుతూ చేనేత రంగాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## చిన్నారుల అనారోగ్య కేసులపై మంత్రి సత్యకుమార్ ఆరా...!

### డీఎంహెచ్‌వో తో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి



సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో నమోదైన పచ్చ కామెర్లు, జ్వరాల కేసులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరా తీశారు. కాకినాడ జిల్లా డీఎంహెచ్‌వో డా.కె. అనితతో ఫోన్‌లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. డీఎంహెచ్‌వో డా. కె అనిత మంత్రి సత్యకుమార్‌కు వివరాలు అందిస్తూ ఇప్పటివరకు సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 11 కామెర్ల కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సామర్లకోట సీహెచ్‌సీలో 8 మంది చిన్నారులు ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు ముగ్గురు చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారని వెల్లడించారు. ఈరోజు ఒక కొత్త కేసు నమోదైనట్లు కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

పచ్చ కామెర్లు వ్యాప్తి నేపథ్యంలో నీటి నమూనాలను సేకరించి మైక్రోబయాలజీ విభాగానికి పరీక్షల కోసం పంపినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. పరీక్షల నివేదిక వచ్చే వరకు సామర్లకోట మున్సిపాలిటీ ద్వారా ట్యాంకర్లతో సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించినట్లు చెప్పారు. ప్రజలకు కాచి చల్లార్చిన నీటినే తాగాలని, సురక్షిత తాగునీటి వినియోగంపై మైకింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రభావిత ప్రాంతంలో 24ఐ7 వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరంతర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పచ్చ కామెర్లు వ్యాప్తికి కారణాలను గుర్తించేందుకు జిల్లా ఎపిడమిక్ బృందంతో పాటు కాకినాడ జీజీహెచ్ నుంచి ఆర్‌ఆర్‌టీ బృందం ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించి పరిశీలన చేపట్టినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పర్యవేక్షిస్తున్నారని మంత్రి సత్యకుమార్‌కు వివరించారు. బాధితులకు వైద్య సేవల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు.

ఫిల్టర్ బెడ్ వద్ద త్రాగునీటి నాణ్యత పరీక్షలు, వైద్య శిబిరాలు :

సామర్లకోట లో త్రాగు నీరు కలుషితం కావడం, పలు ప్రాంతాల్లో చిన్నారులు పచ్చ కామెర్లు తదితర వ్యాధులు కు గురైన నేపధ్యం లో పట్టణ ప్రజలు కు నిత్యం త్రాగు నీరు అందించే స్థానిక – ఉండూరు రైల్వే గేట్ సమీపంలో ఉన్న సామర్లకోట మున్సిపాలిటీ 7.70 ఎమ్మెల్డి ఫిల్టరేషన్ ప్లాంట్ను శనివారం పరిశీలించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ రత్నాకర్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు నీటి శాంపిల్స్ సేకరించారు. అలాగే ఎమ్మెల్యే నిమ్మకాయల నిమ్మకాయ చినరాజప్ప ఆదేశాల మేరకు పట్టణ తెదేపా అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన సామర్లకోట పట్నంలో 3, 11, 13 వార్డులు మరియు రాజీవ్ గృహకల్ప నందు మెడికల్ క్యాంపులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానికంగా ఉంటున్నటువంటి ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచి వడ కట్టిన నీళ్లు తాగాలని, జ్వరం తలపోటు మరియు ఇతర సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడాల శంకర్, ఇంజమల్ల బాలు, ప్రసాద్ కృష్ణ, మెండం సారయ్య, వెంకే వెంకటలక్ష్మి, నూకరాజు కూటమి నాయకులు, ఆరోగ్యశాఖ మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై ఇంటింటా అవగాహన



సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో శనివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు ముసిరెడ్డి శ్రీరాములు, కంటే బాబు, చీకట్ల వెంకటేష్, బత్సల వెంకటరమణమూర్తి, కొప్పిరెడ్డి రాజా, బత్సల రామారావు తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ ప్రభుత్వ ఐటీఐ వెనుక పూర్తి స్థాయిలో మరమ్మతు : ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ ఎల్బీ నగర్ (ప్రభుత్వ ఐటీఐ కళాశాల వెనుక) గల ముత్తా వారధికి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు స్వల్పంగా దెబ్బతిన్నది. స్థానిక ప్రజలు కూటమి నాయకుల ఫిర్యాదు తో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వెంటనే స్పందించి, ఆ రోడ్డును మళ్లీ పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించారు. రహదారిని ఎమ్మెల్యే పంతం నానాజీ స్వయంగా పరిశీలించి, శనివారం వాహనదారుల రాకపోకలను పునరుద్ధరించారు. ఏళ్లనాటి ఈ సమస్యను పరిష్కరించి వాహనదారులకు రాకపోకలను పునరుద్ధరించినందుకు గాను స్థానిక ఎల్బీ నగర్ ప్రజలు, వాహనదారులు మరియు కూటమి నాయకులు ఎమ్మెల్యే పంతం నానాజీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బాధ్యులైన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



సామర్లకోట, ఆగస్టు 8, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సామర్లకోట పట్టణ ప్రజలకు కుళాయి ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోందని, ఫలితంగా పలువురు చిన్నారులు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని పెద్దాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆరోపించారు. చిన్నారుల అనారోగ్యానికి కారణమైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వాటర్ విభాగానికి చెందిన బాధ్యులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యలతో చికిత్స పొందుతున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులను దవులూరి దొరబాబు పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్తీక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చిన్నారులు గత వారం రోజులుగా అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. తాగునీరు కలుషితమవుతున్న విషయంపై గత రెండు నెలలుగా మానవ హక్కుల సంఘం, వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. జూన్ 19న సైతం తాగునీటి సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని జిల్లా మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి అధికారులను ప్రశ్నించడంతోనే సమస్య వెలుగులోకి వచ్చిందని దొరబాబు అన్నారు. ఇటీవల వాటర్ పంప్‌హౌస్ వద్ద జనరేటర్‌కు డీజిల్ లేకపోవడంతో పట్టణానికి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెబుతున్న ప్రభుత్వం వద్ద తాగునీటి పంపింగ్‌కు అవసరమైన డీజిల్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని దొరబాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఊబా జాన్ మోజెస్, ఆవాల లక్ష్మీనారాయణ, మన్యం చంద్రరావు, కరణం రాజ్‌కుమార్, పాగా సురేష్‌కుమార్, ఇరుసుమళ్ల సాయి, లింగం శివప్రసాద్, పాలికి చంటిబాబు, చిట్టిమాని శ్రీనివాస్, రెడ్డి వాసు, దూది రాజు తదితరులు పాల్గొన్నారు.

## లీగ్ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయి

### శాసనమండలి సభ్యురాలు కర్రీ పద్మశ్రీ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : అస్మిత ఖేల్ ఇండియా లీగ్ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయని శాసనమండలి సభ్యురాలు కర్రీ పద్మశ్రీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ శనివారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ స్టేడియంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ మహిళల లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా స్పోర్ట్స్ పాలసీ విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ వారు క్రీడ అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ డి.నవీన్ కుమార్, దివంగత మాజీ కేంద్ర మంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి, కాకినాడ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అధ్యక్షులు ఎన్.వి.సాయిబాబా, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర దేవాలయం లో ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రత్యేక పూజలు..

ఆగస్టు 8 (జి ఎస్ బి వార్త) : శనివారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారితో జనసేన సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ ప్రముఖ పుణ్యక్షేత్రం అయినవిల్లి, శ్రీ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. శ్రీ విఘ్నేశ్వర స్వామి దీవెనలు జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పై కూటమి ప్రభుత్వంపై మరియు ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆ స్వామివారి కృప కటాక్షాలతో అందరూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బత్తుల స్వామి వారిని ప్రార్థించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ఆలయ మర్యాదలతో, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన అర్చకులు వేద శీర్వచనం అందజేసి, శేషవస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామివారి చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.



## కపిలేశ్వరపురంలో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ జిల్లా వేడుకలు



12వ జాతీయ చేనేత దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు వీవర్స్ సర్వీస్ సెంటర్, విజయవాడ మరియు చేనేత ఉ జౌళిశాఖ, కాకినాడ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామంలో ఉన్న శ్రీ గణపతి చేనేత సహకార సంఘం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్ వేగుల్ల లీలాకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ, చేనేత క్లస్టర్ అభివృద్ధి అధికారులు బి.టి. నాయుడు, ఎస్.వి. ఫణిబాబు, వీవర్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ ప్రతినిధి జి.వి. నాగేశ్వరరావు, గణపతి చేనేత సంఘం అంగర మేనేజర్ కొలువుల సుబ్బారావు పాల్గొన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా చేనేత కార్మికులు అంగర గ్రామంలోని సంఘం ప్రాంగణం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో ముఖ్య అతిథి వేగుల్ల లీలాకృష్ణ మాట్లాడుతూ చేనేత రంగాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చేనేత కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలులో ఉ ందని, అలాగే మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 'నేతన్న సేవలో' పథకం కింద రూ.25,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ మాట్లాడుతూ చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారమని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, ఆధునిక మార్కెటింగ్ అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువత చేనేత వృత్తి వైపు ఆకర్షితులై సంప్రదాయ కళలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో చేనేత రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం మొత్తం చేనేత సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. జిల్లాలోని చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## విద్యార్థులకు మార్కులతో పాటు సంస్కారం, నైతిక విలువలు అవసరం




**రాజమహేంద్రవరం, ఆగస్టు 08** : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి సంస్కారం ఎంతో కీలకమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం నామవరంలోని భారతీయ విద్యాభవన్లో నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ విద్యాభవన్ తనకు కేవలం ఒక విద్యాసంస్థ కాదని, తనను తీర్చిదిద్దిన సొంత ఇల్లు, కుటుంబం వంటిదన్నారు. తాను 8, 9, 10వ తరగతులను భీమవరం భారతీయ విద్యాభవన్ క్యాంపస్‌లో చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, నైతిక విలువలే తన వ్యక్తిత్వ వికాసానికి, ప్రజాసేవలో ముందుకు సాగేందుకు ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. భారతీయ విద్యాభవన్ పూర్వ విద్యార్థిగా ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. "భారతీయ విద్యాభవన్ ఒక సంస్థ మాత్రమే కాదు.. విలువలు, విశ్వాసంతో కూడిన ఒక బ్రాండ్" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భీమవరం కేంద్ర మేనేజ్‌మెంట్ సభ్యులు, గౌరవనీయులు యు.కె. విశ్వనాథ రాజు, అకాడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ రఘుపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉమేష్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటి ఆధునిక కాలంలో పిల్లలకు కేవలం పుస్తకాల విద్య, మంచి మార్కులు మాత్రమే సరిపోవన్నారు. మార్కులతో పాటు మంచి సంస్కారం, బాధ్యతాయుతమైన ప్రవర్తన, నైతిక విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలో ఉ పాధ్యాయులు క్రమశిక్షణ, విద్యా విలువలు నేర్పడంతో పాటు ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి సరైన దిశానిర్దేశం చేస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. భారతీయ విద్యాభవన్‌లో చదువుతున్న విద్యార్థులు తమకు అందుతున్న విద్య, విలువలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను శ్రద్ధగా పాటిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని చెప్పారు. తాము ఏ రంగాన్ని ఎంచుకున్నా దేశానికి, రాజమహేంద్రవరం నగరానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా నగరంలోని విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తా నని హామీ ఇచ్చారు. తనను ముఖ్య అతిథిగా కాకుండా భారతీయ విద్యాభవన్ పూర్వ విద్యార్థిగా, తమ కుటుంబంలో ఒకరిగా భావించి ఆహ్వానించిన యాజమాన్యానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'మిషన్ శక్తిశాట్' విద్యార్థిని కందుల జెస్సీకి మంత్రి కందుల దుర్గేష్ ప్రోత్సాహం

**రాజమహేంద్రవరం, ఆగస్టు 08** : కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష విజ్ఞాన రంగంలో బాలికల సృజనాత్మ కతను ప్రోత్సహిం చేందుకు ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన 'మిషన్ శక్తిశాట్' ప్రాజెక్టుకు ఎంపికైన ధవళేశ్వరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కందుల జెస్సీకి ఇచ్చిన మాటను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ నెరవేర్చారు. గత నెలలో విద్యార్థినికి ఇచ్చిన హామీ మేరకు శాటిలైట్ రూపకల్పన, డిజిటల్ లెర్నింగ్‌కు తోడ్పడే స్మార్ట్‌ఫోన్, స్మార్ట్‌వాచ్, పవర్ బ్యాంక్ లతో పాటు ఢిల్లీ ప్రయాణానికి అవసరమైన విమాన టికెట్లను మంత్రివర్యులు దుర్గేష్ ఉచితంగా అందించారు. ధవళేశ్వరానికి చెందిన జనసేన నాయకుడు యడ్ల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజమహేంద్రవరంలోని తమ క్యాంప్ కార్యాలయంలో జెస్సీతో పాటు ఆమె తల్లిదండ్రులను సాదరంగా ఆహ్వానించి ఈ ప్రత్యేక కిట్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అకుంఠిత దీక్షతో జాతీయ స్థాయి అంతరిక్ష ప్రయోగానికి ఎంపిక కావడం మన ప్రాంతానికి, రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో ఆడబిడ్డలు గగనతల సరిహద్దులను దాటి సరికొత్త శిఖరాలను అధిరోహించాలి. జెస్సీ సాధించిన ఈ విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, విశేషంగా బాలికలకు గొప్ప స్ఫూర్తిదాయకం. ఆమె భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. మంత్రి కందుల దుర్గేష్ ఆత్మీయ ప్రోత్సాహానికి, అందించిన అపూర్వ సహకారానికి విద్యార్థిని కందుల జెస్సీతో పాటు ఆమె తల్లిదండ్రులు మంత్రి కందుల దుర్గేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.